# వాస్తవం డెయిలీ.కామ్

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

సోమవారం
12.01.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(క.ఆర్)



మానసాని కృష్ణా రెడ్డి



చదవండి..చదివించండి
నిఖార్సయిన పత్రిక
9618616110
8074124190


## రేవంత్‌కి వచ్చింది
# బూతుల భాష ఒక్కటే

- రేవంత్‌కు తెల్వదు..చెబితే వినడు
- ఇంకా మూడేళ్ల టైం ఉంది..
- ఇకనైనా మంచి పనులు చేయ్
- సీఎం రేవంత్‌కు కేటీఆర్ హితవు

అడ్డగోలు హామీలిచ్చి ప్రజలను మభ్యపెట్టి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాడు.. దేవుళ్లు, సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఒట్టు వేసి ఆరు గ్యారంటీలు అమలు చేస్తానని రేవంత్ రెడ్డి చెప్పాడు



1

## బానిస మనస్తత్వంతో
# సోమ్‌నాథ్ ప్రాముఖ్యత విస్మరణ

సోమ్‌నాథ్ ఆలయం..
ధైర్యం,త్యాగాలు,
దృఢసంకల్పానికి నిదర్శనం
ప్రధాని మోదీ ధ్వజం

1



# వడోదరలో జయకేతనం

- తొలి వన్డేలో న్యూజిలాండ్‌పై భారత్ విజయం

13

- కోహ్లీ సెంచరీ మిస్
- రాణించిన గిల్, అయ్యర్
- హర్షిత్ ఆల్‌రౌండ్ షో



కొత్త ఏడాది స్వదేశంలో న్యూజి లాండ్‌తో ఆదివారం నుంచి మొదలైన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను భారత్ విజయంతో ప్రారంభించింది. తొలిసారి పురుషుల వన్డే సిరీస్‌కు వేదికైన వడోద రలోని బీసీఏ స్టేడియంలో జరిగిన తొలి వన్డేలో టీమ్‌ఇండియా 4 వికెట్ల తేడాతో గెలిచి సిరీస్‌లో 1-0 ఆధిక్యం సాధించింది.

## నిర్వాసితులకు
# ఉపాధి కల్పిస్తాం

### ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

పెద్దపల్లి జిల్లా రామగుండంలో ఆదివారం జరిగిన బహిరంగసభలో 1,700 మంది నిరుపేద కుటుం బాలకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్‌లను పంపిణీ చేసిన భట్టి విక్రమార్క.. రూ.169 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ,నిరుద్యోగ యువతకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు.నేడు 600 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు నాంది పలికామని అన్నారు.

15



ఇంటి ఆడబిడ్డకు న్యాయం చేయలేని వారు మహిళలను ఉద్ధరిస్తారా?

గోదావరిఖనిలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి



# మేడారం మన గుండెచప్పుడు

### సమ్మక్క- సారలమ్మ వైభవాన్ని ప్రపంచానికి చాటుతాం

- జాతరలో భక్తులకు అసౌకర్యంకలగకుండా శాశ్వత నిర్మాణాలు
- మంత్రులు పొంగులేటి, దుద్దిళ్ల,సురేఖ,సీతక్క,అడ్లూరిలతోకలిసి మేడారంలో భట్టి విక్రమార్క సమీక్ష

14



ఆదివాసీల సంప్రదాయాలే విశ్వాసంగా సాగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతర వైభవాన్ని ప్రపంచానికి చాటి చెబుతామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు.

# ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



నివాళులర్పించిన జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించగా, ముందుగా రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వడ్డే ఓబన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వడ్డే ఓబన్న సేవలను కొనియాడారు. ఈ సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి సౌజన్య, వడ్డెర కుల సంఘం అధ్యక్షులు, ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో కూడారై ఉత్సవం



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆదివారం కూడారై (పాయసం పంచిపెట్టుట ఉత్సవం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా అర్చకులు వేణుగోపాల చారి ధనుర్మాసంలో భాగంగా తెల్లవారుజామున నాలుగు గంటల నుండి భక్తుల భజనలతో స్వామిని కీర్తించారు భక్తులకు పాలు అందులో వేసే సామగ్రి వస్తువులను మేతె పరశురాం రెడ్డి. బొమ్మెడి స్వామి అనరాసి నరసింహులు సాధు భాస్కర్ రెడ్డి లు సమకూర్చారు. వీరిని ఆలయ కమిటీ సన్మానం చేసింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మేతె లక్ష్మారెడ్డి సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

# యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

చలి తీవ్రతకు తట్టుకోలేని
నిరాశ్రయులకు,యాచకులకు మీ వంతు
సహకారం అందించండి
యువ ఫౌండేషన్ వ్యవస్థాపకులు
కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ గౌడ్



వాస్తవం : వేములవాడ

వేములవాడ పట్టణంలో చలి తీవ్రతకు తట్టుకోలేక దేవాలయం సమీపంలో ఉన్న యాచకులకు, నిరాశ్రయులకు యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి యువఫౌండేషన్ అధ్యక్షుడు గొడిశెల తిరుపతి హాజరై దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం తిరుపతి మాట్లాడుతూ.....యువ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, పోలీస్, ఆర్మీ ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులు, ఉద్యోగం లో చేరిన యువతీ యువకులు ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొని సమాజ సేవ చేయటం అభినందనీయని,యువకులను అభినందించారు. అనంతరం యువ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ...చలి తీవ్రత అధికంగా ఉందని అన్ని సౌకర్యాలు ఉన్న మనమే చలి కి తట్టుకోలేక పోతున్నామని, రాత్రి వేళలో పట్టణం లో తిరుగుతు ఎవరికైతే దుప్పటి లేదో వారిని గుర్తించి దుప్పట్లు పంపిణీ చేయటం జరిగిందని, రానున్న రోజుల్లో చలి తీవ్రత ఎక్కువ అవుతుంది కాబట్టి మీ మీ ఏరియాలలో ఎవరైనా అభాగ్యులు ఉంటే వారికి కప్పుకోడానికి దుప్పట్లు లేనట్లైతే దుప్పట్లు దానం చేసి మానవత్వం చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మధు మహేష్,యువ ఫౌండేషన్ ఉద్యోగులురాజు, అరవింద్, అభ్యర్థులు మనోజ్, వినయ్, రామ్ కుమార్, మోహన్, రాహుల్, హేమంత్, రాకేష్, ఫౌండేషన్ జనరల్ సెక్రటరి గడ్డం ప్రశాంత్, చిన్నారులు సింధూజ, సిరి చందన,చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## హైటెక్ కాలనీ పోచమ్మ దేవాలయ నిర్మాణానికి

# రూ.10 లక్షల హామీ ఇచ్చిన ఎమ్మెల్యే గండ్ర





వాస్తవం : జయశంకర్ భూపాలపల్లి

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 9వ వార్డు మంజు నగర్ పరిధిలో ఉన్న హైటెక్ కాలనీ (శ్రీ విజయ దుర్గ కాలనీ)లో శ్రీ పోచమ్మ దేవాలయ నిర్మాణానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మొత్తం రూ. 10 లక్షలు మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారని కాలని అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలనీకి విచ్చేసి, టెంకాయ కొట్టి దేవాలయ నిర్మాణ పనులను ప్రారంభించుకోవాలని సూచించారు. మొదటగా రూ. 5 లక్షలను కేటాయించగా, దేవాలయ నిర్మాణానికి మరిన్ని నిధులు అవసరమని కాలనీవాసులు విజ్ఞప్తి చేయడంతో, మొత్తం రూ. 10 లక్షలను సాంక్షన్ చేయిస్తానని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అనంతరం కాలనీవాసులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే, కాలనీలో ఉన్న పలు అభివృద్ధి సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా మిగిలిపోయిన మూడవ లైన్ రోడ్డుతో పాటు అన్ని అడ్డ రోడ్లకు నిధులు కేటాయించి సీసీ రోడ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అలాగే కాలనీలోని పార్కు అభివృద్ధి విషయంలో మున్సిపల్ అధికారులతో మాట్లాడి, పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. ఎమ్మెల్యే అభివృద్ధి దృక్పథం, కాలనీపై చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ పట్ల కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళలు, పిల్లలు, కాలనీవాసులు కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే ఇటీవల భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన బట్టు కరుణాకర్ ని కూడా కాలనీవాసులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు దేవన్, జిల్లా నాయకులు పిప్పాల రాజేందర్, అప్పం కిషన్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా వడ్డె ఓబన్న జయంతి వేడుకలు

వాస్తవం : భూపాలపల్లి

స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమైనవని జిల్లా బిసి సంక్షేమ అధికారి ఇ ఇందిర తెలిపారు. ఆదివారం ఐడిఓసి కార్యాలయంలోని బిసి సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన స్వాతంత్ర్య సమర



యోధుడు వడ్డె ఓబన్న అని కొనియాడారు. ఓబన్న ఆనాడు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జరిపిన సాయుధ పోరులో సైన్యాధ్యక్షుడిగా వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. వడ్డె ఓబన్న ఆశయాల సాధన కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ బిసి సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్, వడ్డెర సగం జిల్లా అధ్యక్షులు దారంగి మంజుల, శివరాత్రి రమేష్, మిర్యాల మల్లయ్య,వడ్డెర సగం నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి స్టేడియం పక్కన రూ.19 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం

## కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు



వాస్తవం : రామగిరి

ఆర్జీ-3 డివిజన్ సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియం పక్కన సింగరేణి యజమాన్యం డ్రైనేజీ నిర్మాణం పనులు ప్రారంభించింది.రత్నాపూర్ గ్రామపంచాయతీ రాంనగర్ ప్రాంతంలోని స్టేడియం గోడను ఆనుకొని జోన్-1 మీదుగా తెలంగాణ చౌరస్తా వరకు ఈ డ్రేనేజ్ నిర్మిస్తున్నారు. తెలంగాణ చౌరస్తా నుండి జోన్-1 ఆఖరి లైన్ వరకు సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో తారు రోడ్డు ఉంది.ఇక జోన్-1 నుండి రాంనగర్ మూలమలుపు వరకు రోడ్డు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అప్పటి,ఇప్పటి సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో రూ.10 లక్షల తో సిమెంటు రోడ్డు నిర్మాణం జరిగింది.ఈ క్రమంలో సిమెంటు రోడ్డు పక్కనుండి సింగరేణి స్టేడియం గోడ ఉండడంతో రాజీ నగర్ ఇతర ప్రాంతాల నుండి వచ్చే మురికి నీరుతో ఈ ప్రాంతమంతా బురద మాయమై,చెత్తాచెదారం పేర్కొని పోయి,పందుల సైరవిహారం తో దుర్వాసన వెదజల్లుతుంది.ఈ క్రమంలో ఏఐటీయూసీ,ఐఎన్ టి యూసీ యూనియన్ నాయకులు సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు దీంతో అప్పటి జిఎం నరేంద్ర సుధాకర్ రావు ఈ నిధులు కేటాయించారు.దీంతో ప్రస్తుత సీఎం సుంకర మధుసూదన్ ఆధ్వర్యంలో సివిల్ డీజీఎం బి. రాజేంద్రకుమార్ పర్యవేక్షణలో సూపర్వైజర్లు ఎండీ యాకూబ్ పాషా,బెల్లం శ్రీనివాస్,ఎంజీటి శ్రీనివాస్ పనులు చేయించుతున్నారు.350 మీటర్ల దూరం వరకు నిర్మించే ఈ డ్రైనేజ్ పనులకు రూ.19 లక్షల నిధులు కేటాయించారు.4 నెలల లోపు ఈ పనులు పూర్తి చేయాలి.ఈ డ్రైనేజ్ నిర్మాణం తో రాంనగర్ ప్రాంతంలో మురికి నీరు బయటికి వెళ్ళడానికి అనేక ఇబ్బందులు తీరిపోతాయని స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు,ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్,వార్డు సభ్యులు అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్,పున్నం మనీతేజ తెలిపారు.ఈ సందర్భంగా సింగరేణి ఆర్జీ-3 యజమాన్యం కు,ఏఐటీయూసీ ఐ ఎన్ టి యు సి యూనియన్ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



వాస్తవం : వేములవాడ

తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన క్యాలెండర్‌ను ఆదివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా వేములవాడలో ఆవిష్కరించారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో గెజిటెడ్ లెక్చరర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రేగుల లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి జెల్ల సుమన్, ఉపాధ్యక్షులు మాడుగుల కృష్ణాకర్, అధ్యాపక బృందం జగన్, గోపి, పరుశరాములు, రవీందర్, జీవన్ బాబు, సురేష్, తదితరులు పాల్గొన్నారు. శ్రీనివాస్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.....రాబోవు పరీక్షలలో విద్యార్థుల చక్కటి ఫలితాల కోసం కృషి చేయాలని, వారి బంగారు భవిష్యత్తుని తీర్చిదిద్దాలని, ప్రభుత్వం విద్యా వ్యవస్థని బలోపేతం చేస్తుందని తెలియచేశారు.

# వరదరాజ స్వామిని దర్శించుకున్న నీలం మధు

## ఆధ్యాత్మిక భక్తితో దర్శించుకుంటే మానసిక ప్రశాంతత



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత అలవడుతుందని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియజకవర్గం మార్కుక్ మండలం వరదరాజు పురం గ్రామంలో వరదరాజ స్వామి ఆలయంలో జరుగుతున్న లక్ష్మీ నారాయణ హోవనం, లక్ష్మపుష్పార్చన కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు ఆంక్ష రెడ్డితో కలిసి పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు.అనంతరం నీలం మధు మాట్లాడుతూ... వరదరాజా స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కిష్టయ్య, ఆలయ కమిటీ చైర్మన్ ప్రొద్దుటూరి గోపాలకృష్ణ, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కనకయ్య గౌడ్, నాయకులు విజయ్ మోహన్, నర్సింలు,రవి,భగవాన్,మల్లేష్,స్వామి,అర్జున్,శేఖర్, మధు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర ఓబన్న జయంతి ఘనంగా నిర్వహించిన ఎల్లారెడ్డిపేట వడ్డెర కులస్తులు



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఆదివారం వడ్డెర ఓబన్న జయంతిని వడ్డెర కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, కుల పెద్దలు వడ్డెర ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వడ్డెర ఓబన్న. చేసిన త్యాగాల గురించి జ్ఞాపకాలు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మండల అధ్యక్షులు వరస కృష్ణహరి, ఎల్లారెడ్డిపేట గ్రామ సర్పంచ్ ఎనగందుల నరసింహులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, వివిధ వార్డుల సభ్యులు పాల్గొని పూలమాలలు వేసి త్యాగాలను కొనియాడారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బ్రిటిష్ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా వడ్డెర ఓబన్న చేసిన తిరుగుబాటు, ఆయన జీవితం ప్రజలకు తెలియకుండా ఎన్నాళ్లుగానో దాచిపెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డెర ఓబన్న జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని, ప్రభుత్వపరంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని వడ్డెర కులస్తులు డిమాండ్ చేశారు.

# ముదిరాజ్ మండల కమిటీ ఎన్నిక

## మండల అధ్యక్షులుగా దాసరి బాలరాజు



వాస్తవం : అడ్డగూడూరు

మండల కేంద్రంలోని ఎమ్ ఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ముదిరాజ్ సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్, ముదిరాజు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి దాసరి వీరన్నల ఆధ్వర్యంలో అడ్డగూడూరు మండల అధ్యక్షుడిగా దాసరి బాలరాజ్, ప్రధాన కార్యదర్శి నీరటి పరుశురాం, ఉపాధ్యక్షులు దాసరి బిక్షం, ముద్రబోయిన లక్ష్మయ్య, కార్యదర్శిగా దాసరి పులేందర్, కోశాధికారి ముద్రబోయిన కృష్ణ, సభ్యులుగా బందారి స్వామి, నారబోయిన భీమేష్, అరిగే నాగరాజు, దాసరి కృష్ణ, కేశబోయిన వెంకన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాదు విజయ్, చామకూరి నారాయణ, పంగ వెంకటేష్, దాసరి బాలకృష్ణ, నారబోయిన శ్రీను, బందారి రమేష్, నీరటి రమేష్, సోమనర్సయ్య, దాసరి రవి, నారబోయిన కుమార్, నారబోయిన సుధాకర్ , దాసరి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాట్ ,బాల్ బహుకరించిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి



వాస్తవం : ఎల్లారెడ్డిపేట
ఎల్లారెడ్డిపేట మండలంలో వెంకటాపూర్ గ్రామంలో యువకులు అడిగిన వెంటనే బాట్ ఒబాల్ లు తీసుక వచ్చి ఇచ్చిన పొన్నాల తిరుపతి రెడ్డి ఆటలా తోనే మానసిక సంతోషం ఉత్సాహం వస్తుందని ఈ సంద ర్భంలో పొన్నాల తిరుపతి రెడ్డి తెలియజేశారు.ఇకము ందు కూడా యువకులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో వెంకటాపూర్ గ్రామ యువకులు పాల్గొన్నారు.

## శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకున్న జబర్దస్త్ నటుడు ఫణి



వాస్తవం : వేములవాడ
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరా జేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రముఖ హాస్య నటుడు కవులూరి వెంకట ఫణి కుమార్ అలియాస్ జబర్దస్త్ ఫణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా స్వామివారిని దర్శించుకొని పూజలు ముగించుకు న్న అనంతరం ఆలయ మండపంలో వేద పండితులు ఆశీర్వచన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఆ లయ పర్యవేక్షకులు జి. రాజేందర్, ప్రోటోకాల్ పర్య వేక్షకులు శ్రీనివాస్ శర్మ జబర్దస్త్ ఫణికి శేష వస్త్రం క ప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

## నిద్రావస్థలో ఉన్న సి.సి కెమెరాల పునరుద్ధీకరణ



వాస్తవం : రామగిరి
రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో నాలుగు సంవ త్సరాలు నిద్రావస్థలో ఉన్న సి.సి కెమెరాలను నూతనం గా ఎన్నికైన సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి ఆది వారం రోజున పునరుద్ధీకరణ పనులను ప్రారంభించా రు.నాలుగు సంవత్సరాలుగా నిద్రావస్థలో ఉన్న సి.సి కె మెరాలను అధికారులు పట్టించుకోలేదు. నూతనంగా ఎ న్నికైన సర్పంచ్ చొరవ తీసుకొని సి. సి కెమెరాల పను లను ప్రారంభించారు గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టు కున్న సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి కల్వచర్ల గ్రా మ ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో 2వ వా ర్డు సభ్యురాలు మల్యాల పద్మ, బూస కనకయ్య,బూస అ జయ్,బూడిద సంపత్,కోలిపాక చంద్రయ్య,ప్రజలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

### భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి
### బిజెపి ప్రభుత్వం జిఎస్టి పేరుతో పన్నుల భారం వేసి ధరలు పెంచారు
### మల్లన్న సాగర్ ముంపు బాధితుల సమస్యల కోసం అనేక పోరాటాలు



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి
గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అ భ్యర్థులను గెలిపించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మా ర్క్సిస్టు) సిపిఎం జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం గజ్వేల్ పట్టణం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ...అమెరికా సామ్రాజ్యవాదం ధోరణితో ఎన్ని కల్లో ప్రజాతంత్రంగా గెలిచిన వెనిజులా పై దాడి చేసి దేశాధ్యక్షుడు మధురో అతని భార్యను నిర్బంధించి తీ సుకెళ్లడం జరిగిందని అన్నారు. ప్రజాస్వామికవాదులు ఇలాంటి ఘటనను, ఇతర దేశాల్లో అమెరికా జోక్యాన్ని ఖండించాలని పిలుపునిచ్చారు. దేశంలోని బిజెపి ప్రభు త్వం స్వతంత్ర విదేశాంగ విధానాన్ని ఉల్లంఘించి అమె రికాకు అనుకూలంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం జిఎస్టి పేరుతో పన్నుల భా రం వేసి ధరలు పెంచిందని అన్నారు. రైతులు,కార్మికు లకు వ్యతిరేకంగా విత్తన చట్టం, లేబర్ కోడలు చట్టాలు చేశారని, ప్రజలపై భారం మోపి విధంగా విద్యుత్ చట్టం చేసిందని అన్నారు. దీంతో ప్రజలకు, రైతులకు వచ్చే సబ్సిడీలు రద్దు అవుతాయని అన్నారు.మల్లన్న సా గర్ ముంపు బాధితుల సమస్యల కోసం సిపిఎం పార్టీ అప్పటి రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆధ్వర్యం లో అనేక ఉద్యమాలను నిర్వహించిందని, జైలుకు వెళ్ల డం జరిగిందని అన్నారు. నాటి నుండి అనేక ప్యాకేజీ లు, ఇండ్లు ఇండ్ల స్థలాలు, రిజిస్ట్రేషన్ చేయాలని పో రాటాలు నిర్వహించామని అన్నారు. గజ్వేల్ పట్టణంలో ని స్థానికంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, భూ సమస్యలు సీసీ రోడ్లు సమస్యలపై ఉద్యమించడం జరిగిందని అన్నారు. కార్మికులందరికీ వేతనాలు పెం చాలని, ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యలపై పోరా టాల నిర్వహించిందని తెలిపారు. సిపిఎం పార్టీ అన్ని త రగతుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వ హించిందని అన్నారు. ప్రజల కోసం పనిచేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రజ ల మధ్యన విభజన చేసే బిజెపిని ఓడించాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశం బంద స్వామి అధ్యక్షతన జ రిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య, మం డల కార్యదర్శి సందీటీ రంగారెడ్డి, రాజు, రమేష్, స్వా మి, బాబా, ఐలయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రావుపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

### టాస్ వేసి టోర్నమెంట్ ప్రారంభించిన మచ్చ యాదగిరి



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ
జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో, నూత న సర్పంచ్ మచ్చ అరుణ.యాదగిరి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బి ఆర్ఎస్ నాయకులు మచ్చ యాదగిరి,పల్లె ప్రసాద్ ము ఖ్య అతిథిగా హాజరై టాస్ వేసి టోర్నమెంట్ ప్రారంభిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు కే వలం వినోదం మాత్రమే కాదు ఆరోగ్యకరమైన జీవన శైలిలో ముఖ్యమైన భాగం, ఇవి సంపూర్ణ వ్యక్తిత్వ వికా సానికి తోడ్పడుతాయని విద్యార్థులకు శారీరక,మానసిక, సామాజిక నైపుణ్యాలను పెంపొందించడంలో చాలా ము ఖ్యమైన పాత్రను పోషిస్తాయన్నారు.అనంతరం గ్రామ ప్ర జలకు, యువకులకు ముందస్తు సంక్రాంతి శుభాకాం క్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు,యువకులు, తదితరులు పా ల్గొన్నారు.

## ఎస్సీ సెల్ చైర్మెన్‌ని ఘనంగా సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు



వాస్తవం : రామడుగు
డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మానకొండూర్ నియో జవర్గ శాసన సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మ న్‌గా నియామకం అయిన సందర్భంగా రామడుగు మ ండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్ర మంలో రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్ మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు బొమ్మరవేని తిరుపతి మాజీ సర్పంచ్ కోల రమేష్, తడగొండ హనుమంతు, నేరల మహేష్, రామడుగు మ ండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జ వ్వాజి అజయ్ తడగొండ హనుమంతు,శనిగరం సామి, గాదె మాణిక్యం, చంటి వెంకటేశం, బొమ్మరవేణి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ముప్పారం గ్రామంలో క్రికెట్ పోటీల ప్రారంభం

## క్రీడలతో ఆరోగ్యం, ఐక్యత
## సర్పంచ్ గుంటిపల్లి రేణుక వెంకట్



వాస్తవం : ధర్మసాగర్

యువతలో ఐక్యత,మానసిక ఉల్లాసం,శారీరక దృఢత్వాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ముప్పారం ప్రీమియర్ లీగ్ (ఫీపా) క్రికెట్ పోటీలను ఆదివారం గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక వెంకట్ ప్రారంభించారు. క్రీడలు మానవ జీవితంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని,శరీర వ్యాయామంతో పాటు స్నేహభావాన్ని పెంచుతాయని గ్రామపంచాయతీ సర్పంచ్ గుంటిపల్లి రేణుక వెంకట్ ఈ సందర్భంగా తెలిపారు.యువత క్రీడల వైపు ఆసక్తి చూపడం గ్రామ అభివృద్ధికి శుభ సూచకమని పేర్కొన్నారు.క్రికెట్ పోటీల్లో గ్రామ యువత పెద్ద ఎత్తున పాల్గొంటుండటంపై సర్పంచ్ సంతోషం వ్యక్తం చేశారు.ఈ పోటీల్లో మొదటి బహుమతిగా నగదు సర్పంచ్ గుంటుపల్లి రేణుక వెంకట్ అందజేయనుండగా,రెండవ బహుమతిని గ్రామ ఉపసర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి బహుకరించనున్నట్లు ప్రకటించారు.ఈ వారం రోజుల పాటు క్రికెట్ పోటీలు స్నేహపూర్వక వాతావరణంలో,క్రీడాస్ఫూర్తితో సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రీడల్లో ప్రతిభ చూపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస్,కోతి సాంబరాజు,నిర్వాహకులు సన్నీ,సృజన్,అక్షయ్,పాల్గొన్నారు.

# దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ 1 అధ్యక్షులుగా దయ్యాల మహేష్ ఎన్నిక

## శాలువాతో సత్కరించి అభినందించిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్



వాస్తవం : మేడిపల్లి

ఆదివారం బోడుప్పల్ జిహెచ్ఎంసి సర్కిల్ దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ 1 అధ్యక్ష ఎలక్షన్లు 13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జెన్న రాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అధ్యక్షులుగా ముగ్గురు పోటీ పడగా దయ్యాల మహేష్ ను దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ 1 కాలనీవాసులందరూ దయ్యాల మహేష్ ను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా దయ్యాల మహేష్ మాట్లాడుతూ నన్ను నమ్మి కాలనీవాసులు ఎన్నుకున్నందుకు కాలనీవాసులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. నన్ను నమ్మి గెలిపించిన ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా నా దృష్టికి తీసుకువస్తే సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. అనంతరం బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ నువ్వు కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అజయ్ మాట్లాడుతూ కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకు వస్తే అధికారులతో సంప్రదించి మీ సమస్యలను పరిష్కారం అయ్యే దిశగా పనిచేస్తానని, కాలనీ వాసులు అందరూ కలిసిమెలిసి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు ధర్మయ్య, తొంట నరసమ్మ, మాల్ల కృష్ణ, బండ బీరయ్య, జోగు మల్లయ్య ,సిద్ది లింగం, బొమ్మరి మధు, బండ సైదులు, జోగు సుధాకర్, కాటం స్వామి, స్థానిక శశి, నకిర్త సోమయ్య, దేవరాజు, అంజయ్య, నత్తి నరసింహ, శ్రీశైలం, బడికే రవి, జోగు భాస్కర్, మహంకాళి, వాసుర్ యాదగిరి, యాకన్న , బీరప్ప, తుప్పత్తి ఐలయ్య, చిర్రకుమార్ కాలనీవాసులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ విస్తృతస్థాయి సమీక్షా సమావేశం




వాస్తవం : మంథని

ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,నాయకులు శ్రీను బాబు ఆదేశాల మేరకు మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ విస్తృత సాయి సమీక్షా సమావేశాన్ని ఆదివారం మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చీమల సందీప్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ రోషిని జస్వాల్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ మిట్టపల్లి వెంకటేష్ పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ ను గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు బలోపేతం చేస్తూ గ్రామ కమిటీలు మండల కమిటీలు వేయాలని అదేవిధంగా రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే దిశగా యువజన కాంగ్రెస్ పని చేయాలని వారు తెలియజేశారు.మీరు చేసే ప్రతి ఒక్క కార్యక్రమాన్ని విత్ ఐవైసీ ఆప్ లో అప్లోడ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే విధంగా యువజన కాంగ్రెస్ కృషి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బండ కిషోర్ రెడ్డి,మధుకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి అవినాష్, మంథని మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్,పట్టణ అధ్యక్షుడు పెంటరి రాజు,కమాన్పూర్ మండల అధ్యక్షుడు రాజ్ కుమార్,మంథని ముత్తారం మండల అధ్యక్షుడు వినీత్,రామగిరి మండల అధ్యక్షుడు అవినాష్,మల్హర్ మండల అధ్యక్షుడు గడ్డం క్రాంతి,కాటారం మండల అధ్యక్షుడు చిటూరి మహేష్,మహా ముత్తారం మండల అధ్యక్షుడు జాటోత్ వంశీ నాయక్ యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి వల్లపురెడ్డి రామ్ రెడ్డి పరామర్శ



## రూ.5వేల సాయం అందజేత

వాస్తవం : ధర్మసాగర్

ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామానికి చెందిన ప్రతాపగిరి (మ్యాదరి)చంద్రయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న నారాయణగిరి అభివృద్ధి ప్రధాత వల్లపురెడ్డి రామ్ రెడ్డి ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించి రూ.5వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ మడికంటి వెంకటయ్య,ఇందిరమ్మ కమిటీ సభ్యుడు 4వా వార్డ్ మెంబర్ గంటే కృష్ణ, కాంగ్రెస్ నాయకులు సారజీ కుమార్,కంకటి వెంకటేశ్వర్లు, దేవరుప్పుల సుధాకర్,బండి బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# మురుగునీరు పోవడానికి డ్రైనేజీ నిర్మించండి



వాస్తవం : రామగిరి

సెంటినరీ కాలనీ లోని సీ-2 క్వార్టర్ల లో మురుగునీరు,మురికి నీరు పోవడానికి డ్రైనేజీ నిర్మించాలని ఆర్జీ-3 జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ కు రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు వినతి పత్రం అందజేశారు. సెంటినరికాలనీ సీ-2 క్వార్టర్ల లో మురుగునీరు పోవడానికి డ్రైనేజీ లేక తీవ్ర ఇబ్బందులు అవుతున్నాయని ఆమె తెలిపారు.మా గ్రామమైన రత్నాపూర్ పరిధిలో సింగరేణి సి-2 క్వార్టర్స్ ఉన్నాయి.వీటికి సంబంధించి మురుగు నీరు అంతా ప్రెస్ క్లబ్ వెనుకవైపు చేరి భారీగా నిల్వ ఉంటుంది. ఈ మధ్య కాలంలో జిల్లా కలెక్టర్ కూడా పరిశీలించడం జరిగింది.అదే విధంగా సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు తాత్కాలికంగా ఈ నీరు పైపులు వేసి జనరేటర్ ద్వారా తొలగించారు.ఈ మురికినీరు బయటకు వెళ్లడానికి ప్రత్యేక డ్రైనేజీ నిర్మించాలనీ కోరారు.


కావలెను
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
స్వామి చేయకుండా
ఉన్నది ఉన్నట్లుగా రాస్తూ
అనతికాలంలోనే
అశేష పాఠకాదరణ పొంది
నిఖార్సయిన జర్నలిజానికి ప్రతీక
స్వతంత్ర పాత్రికేయానికి చిరునామాగా
నిలిచిన వాస్తవం డిజిటల్ మీడియాకు
రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో
పాత్రికేయులు కావలెను
రిపోర్టర్లు
జిల్లా ప్రతినిధులు
కె.ఆర్
ప్రధాన సంపాదకులు
9618616110

# అపూర్వం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల్యమిత్రునికి ఆత్మీయ సన్మానం

వాస్తవం : ఎల్లారెడ్డిపేట



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో అపూర్వం ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచిగా గెలుపొందిన బాల్యమిత్రుడు ఎలగందుల నరసింహులుకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 1991--92 విద్యా సంవత్సరం పదవ తరగతి చదువుకున్న బాల్యమిత్రుల సారథ్యంలో, ఆదివారం రోజున వారు విద్యనభ్యసించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ఎలగందుల నరసింహులుతో పాటు, ఎల్లారెడ్డిపేట వార్డు సభ్యులుగా గెలుపొందిన దోనుకుల రామచంద్రం, హరిదాస్‌నగర్ వార్డు సభ్యుడిగా గెలుపొందిన పృథ్వీరాజ్, ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామానికి చెందిన రుక్కమ్మ రాష్ట్రస్థాయిలో భగవద్గీత పఠన పోటీల్లో అవార్డు సాధించిన సందర్భంగా, ఇతర సహచర బాల్యమిత్రులందరినీ అపూర్వం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులంతా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆత్మీయ సమ్మేళనంగా పాల్గొన్నారు. అనంతరం నూతన సర్పంచ్ ఎలగందుల నరసింహులు తన సహచర బాల్యమిత్రులు మరియు వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అపూర్వం ఫౌండేషన్ అధ్యక్షులు శనిగరపు బాలరాజు, కార్యక్రమ నిర్వాహకులు తోట వేణుగోపాల్, బచ్చు అశోక్ కుమార్, చకిలం మధు, ఫౌండేషన్ సభ్యులు మరియు బాల్యమిత్రులు పాల్గొన్నారు.

## ఘనంగా మనాలీ ఠాకూర్ జన్మదిన వేడుకలు

వాస్తవం : అంతర్గాం



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలో సర్పంచ్ అంగోత్ రవి నాయక్ ఆధ్వర్యంలో మక్కన్ సింగ్ సేవాసమితి చైర్మన్ మనాలి ఠా గూర్ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రవి నాయక్ మాట్లాడుతూ మక్కన్ సింగ్ సేవా సమితి చైర్మన్, శాసనసభ్యులు సతీమణి మనాలి ఠాగూర్ పుట్టినరోజు పర్వదినాన్ని పురస్కరించుకొని మా గ్రామల లోని ప్రజల పై ఉన్నటువంటి ప్రేమ అభిమానాలను దృష్టిలో ఉంచుకొని మా గ్రామానికి మా మండలానికి ఎన్నో సేవలు చేస్తున్న మక్కాన్సింగ్ రాజు ఠాగూర్, సతీమణి మనాలి ఠాగూర్ కుటుంబ సభ్యులు అందరూ కూడా చల్లగా ఉండాలని రాబోయే కాలంలో మా మండలాన్ని మా గ్రామాన్ని మరింత అభివృద్ధి చెందాలంటే రాబోయే ఎన్నికల్లో తప్పకుండా మా ముఖం రాజు ఠాగూర్ ను గెలిపించుకోవడమే ధ్యేయంగా మేమందరం పనిచేస్తామని, మీకు ఇచ్చేటువంటి పుట్టినరోజు కానుక రాబోయే కాలంలో మా అన్నను మక్కన్ సింగ్ రాజు ఠాగూర్ ఆధ్వర్యంలో రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రతి గ్రామం నుండి ఎంపిటిసి,జడ్పిటిసి స్థానాలను గెలిపించుకొని మీకు బర్త్ డే గిఫ్ట్ గా ఇస్తామని వారు తెలపడం జరిగింది. మక్కాన్సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి ఠా గూర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచులు రవి నాయక్, చంద్రారెడ్డి, దార వేణి సాయికుమార్, గద్దల ప్రమీల-రాజయ్య, ఆరు ముళ్ళ మాధవి- మల్లేష్, ముక్కెర మొగిలి, జాడి లోకేష్, దార వేణి జ్యోతి -పరమేశ్వర్, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వి ఆర్ ఫర్ సహాయోగ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షునిగా అందే లక్ష్మణరావు

వాస్తవం : రాజేంద్రనగర్



వి ఆర్ ఫర్ సహాయోగ్ చారిటబుల్ ట్రస్ట్‌లో జరిగిన ఎన్నికలలో మేనేజింగ్ ట్రస్టీగా అధ్యక్షునిగా అందే లక్ష్మణరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నిర్మల్ చంద్ గోలేచ ఆధ్వర్యంలో మణికొండ ట్రస్ట్ కార్యాలయంలో ఈ ఎన్నికలు జరిగాయి. ఉపాధ్యక్షునిగా బొమ్ము ఉపేందర్ నాథ్ రెడ్డి, సెక్రటరీగా సుమనలిని ధర్మపురి, కోశాధ్యక్షునిగా భీమనపాటి హరినాథ్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మోహన్ కుమార్ ఎంపిక అయ్యారు. నిర్మల్ చంద్ గోలేచ, దిలీప్ కక్కడ్ లు సలహాదారులుగా నియమితులయ్యారు. ప్రజా ప్రయోజనాలు, సేవా భావంతో వేసవికాలంలో బాటసారుల దప్పిక తీర్చడానికి తొమ్మిది చోట్ల చలివేంద్ర కేంద్రాలను ఏర్పాటుకు ట్రస్టు సభ్యులు తీర్మానించారు. స్థానికంగా భక్తులకు, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలకు పూజా సామాగ్రిని ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తబ్రేజ్ హుస్సేన్, శ్రీధర్, నరోత్తం సింగ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సుడా నిధులతో అభివృద్ధి పనులు



వాస్తవం : రామడుగు

చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండలం వెదిర గ్రామంలో శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథరిటీ (సుడా) నుండి ఇరవై లక్షల రూపాయిల నిధులతో (20,000,00/-) సైడ్ డ్రైనేజీ పనుల నిర్మాణానికి సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసిన చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం. ఈ కార్యక్రమంలో రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాజా మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మర వేణి తిరుపతి బీసీల అధ్యక్షుడు పూల ఆంజనేయులు గౌడ్ వెదిరె సర్పంచి శనిగరం అంజన్ కుమార్ మాజీ సర్పంచులు బాల గౌడు కోల రమేష్ , హనుమంతు, అంజని ప్రసాద్ స్వామి, లేఖరాజు, శ్రీనివాస్,మహేష్ ,నరేష్, రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్, గాదం మాణిక్యం,చంటి వెంకటేష్, మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలను కుదించడం అవాస్తవం

మంత్రి కోమటిరెడ్డిపై
వస్తున్న కథనాలు నిరాధారం
ప్రజలను తప్పుదోవ పట్టించే
చర్యలు శ్రేయస్కరం కాదు
గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

రాష్ట్రంలో జిల్లాలను కుదించే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నట్లు జరుగుతున్న ప్రచారంలో ఎంత మాత్రం వాస్తవం లేదని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... కొంత మంది రాజకీయ ప్రయోజనాలు ఆశించి ప్రజలను రెచ్చగొడుతున్నట్లు స్పష్టం చేశారు. పరిపాలన సౌలభ్యం కోసం గతంలో కొత్త జిల్లాలు ఏర్పాటు కాగా, అవి యథావిధిగా కొనసాగుతాయని అన్నారు. అంతే కాకుండా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై వస్తున్న నిరాధార వార్తలు తగదని స్పష్టం చేస్తూ గత నాలుగు దశాబ్దాల కాలంగా పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వారు ముందుకు సాగినట్లు గుర్తు చేశారు. అయితే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి కొన్ని సంఘటన లు అపాదిస్తూ వ్యక్తిగత జీవితాన్ని రాజకీయంగా దె బ్బతీసే చర్యలు ఎవరు ప్రోత్సహించినా మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. కష్టపడి అంచెలంచెలుగా ఎదిగిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి మహా వృక్షమని అన్నారు. గత రెండేళ్ల కాలంగా సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని కొంతమంది తమకు నచ్చని వారిపై దుష్ప్రచారం చేస్తూ అడ్డగోలు వ్యవహారం నడిపిస్తుండగా, వారి తీరుకు కాలమే బుద్ధి చెబుతుందని వివరించారు.

# నాగారంలో ఆదివారం వారసంత

## వారసంతను ప్రారంభించిన మూడు గ్రామాల సర్పంచులు



వాస్తవం : మంథని

మంథని మండలం నాగారం గ్రామంలో బూడిద లింగయ్య (లక్కారం లింగయ్య) స్మారకార్థంగా ఏర్పాటు చేసిన ఆదివారం అంగడి (వారాంతపు సంత) ను నాగారం గ్రామ సర్పంచ్ బెల్లంకొండ సత్యనారాయణ రెడ్డి – శ్రీదేవి పరిసర గ్రామాలైన కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య,మల్లేపల్లి గ్రామ సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ చేతుల మీదుగా ఆదివారం నాగారం గ్రామంలో వారాంతపు సంతను ప్రారంభించారు. ఈ సందర్భంగా 3 గ్రామాల నూతన సర్పంచులు మాట్లాడుతూ సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా గుంజపడుగు,ఉప్పట్ల,పోతారం, విలోచవరం,మల్లేపల్లి, కన్నాల, గ్రామాలకు అనువుగా నాగారం గ్రామంలో ఆదివారం అంగడి (వారసంత) ఏర్పాటు చేయడం ప్రజలందరికీ చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ప్రతి ఆదివారం రోజున జరిగే అంగడిని మంథని మండల పరిధి గ్రామాలైన ప్రజలు నాగారం పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి తోకల మల్లేష్,కీర్తిశేషులు బూడిద లింగయ్య వారసులు మంథని గౌరక్క,బూడిద శంకర్,బూడిద గట్టయ్య, బూడిద శ్రీకాంత్,వార్డు మెంబర్లు బూడిద తిరుపతి,తోకల శైలజ,ఆర్ఎంపీ డాక్టర్ మచ్చ శంకరయ్య నాయకులు బూడిద విష్ణువర్ధన్,మద్రి శీను,రేగళ్ల తిరుపతి,మాజీ వార్డు సభ్యురాలు దాసరి తార,కారోబార్ ఊరకొండ సురేష్,గ్రామపంచాయతీ సిబ్బంది గడ్డం రాజయ్య హమాలీ సంఘం నాయకులు మంథని రాజయ్య,ఉడుత పర్వతాలు యాదవ్ కూరగాయల దుకాణదారులతో పాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తా

## గార్లకుంట పాలెం సర్పంచ్ పెద్ది కృపాకర్ గౌడ్



వాస్తవం : మాడుగులపల్లి

నాగార్జునసాగర్ నియోజకవర్గం మాడుగులపల్లి మండలపరిధిలోని, గార్లకుంటపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ పెద్ది కృపాకర్ గౌడ్, గ్రామ అభివృద్ధి కొరకు గ్రామంలోని 70 స్తంభాలకు సుమారు 30000 వేల రూపాయలు తన సొంత ఖర్చులతో వీధి లైట్లను ఏర్పాటు చెయ్యడం జరిగింది. సర్పంచ్ పెద్ది కృపాకర్ మాట్లాడుతు గ్రామంలోని సమస్యలపై ప్రత్యక దృష్టిసారించి,ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ,నిరంతరం ప్రజా సేవే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు.

# మన్నే శ్రీ భజన కీర్తనల పుస్తక ఆవిష్కరణ



వాస్తవం : రాజేంద్రనగర్

ప్రముఖుల చేతుల మీదుగా మన్నే శ్రీ భజన కీర్తనల పుస్తకావిష్కరణ జరిగింది. ఈ పుస్తకాన్ని రచయిత, గాయకులు, కవి మన్నే మహాత్మారావు రచించారు. 108 భక్తి పాటలు ఈ పుస్తకంలో ఉన్నాయి. గత 56 సంవత్సరాలుగా ఆయన రాసిన పాటలు, నాటికలు, ఆధ్యాత్మిక పుస్తకాలు ఎంతో పేరుగాంచి అందరి మన్ననలు పొందాయి. ఆయన మంచి గాయకునిగా కూడా అందరికీ సుపరిచితమే. ఈ నేపథ్యంలోనే ఆదివారం రాజేంద్రనగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మన్నే మహాత్మారావు భజన కీర్తనలతో పొందుపరచిన 108 పాటల పుస్తక ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ తొలి శాసన మండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర గణేష్ తోపాటు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామిగౌడ్ మాట్లాడుతూ.. .మన్నే మహాత్మారావు రచనలు, పాటలు ఎంతో పేరు గాంచాయని ఆయన కిస్మత్పూర్ వాసిగా ఉండడం చాలా గర్వపడుతున్నామని అన్నారు. భక్తి భావనతో కూడిన రచనల పట్ల మక్కువతో ఎంతోమందిని ఆధ్యాత్మిక చింతన వైపు మరల్చారని తెలిపారు. రాజేంద్రనగర్ ప్రాంతంలో ఆధ్యాత్మిక అంశాలపై చాలామందికి శిక్షణ కూడా ఇచ్చారన్నారు. చిన్నప్పటినుండే పిల్లలకు భక్తి భావాన్ని అలవరుస్తున్నారని చెప్పుకొచ్చారు. మన్నే మహాత్మారావుకు ప్రభుత్వ గుర్తింపు కొరకు అందరం కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ బృహత్కార్యానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ పుస్తకాన్ని అంకితం చేస్తున్నట్లు మహాత్మారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీధర్, అన్నపురెడ్డి భీమార్జున్ రెడ్డి,కిస్మత్పూర్ మాజీ ఉప సర్పంచ్ నీరుడు శేఖర్ ముదిరాజ్, సిపిఐ నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు, బాలరాజు, జేఏసీ నాయకులు రామకృష్ణ,గ్రామస్తులు,వివిధ కుల సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ వర్కర్లను బేషరతుగా విధుల్లోకి తీసుకోవాలి



## రొండి శ్రీనివాస్

వాస్తవం : మాడుగులపల్లి

మండలంలోని కల్వలపాలెం గ్రామానికి చెందిన దాసరి నర్సయ్య,గజలాపురం గ్రామానికి చెందిన కుక్కమూడి వెంకటయ్యలను కొత్తగా గెలిసిన సర్పంచులు కావాలని కక్షపూరితంగా ఇటీవల విధుల నుండి తొలగించడం జరిగిందని,వారిని రాజకీయ పరమైన ఒత్తిళ్లకు గురి చేయకుండా వెంటనే తిరిగి విధులలోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ ఆదివారం విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. సందర్భంగా మాట్లాడుతూ విధులలోకి తీసుకోని యెడల భారీ ఎత్తున ఉద్యమం చేయడానికి వెనుకడబోమని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఎలిజాల రమేష్,సిఐటియు కమిటీ సభ్యుడు బొల్లంపల్లి వెంకటయ్య పాల్గొన్నారు.

# గౌడన్నల గెలుపు.. ఐక్యతకు మలుపు!

## పదవులు ప్రజాసేవకే.. పాపన్న ఆశయమే ఊపిరిగా సాగాలి

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పులుసు యాదగిరి గౌడ్



వాస్తవం : తుంగతుర్తి

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చూపిన పోరాట పటిమ, సామాజిక స్పృహే మనకు మార్గదర్శకమని, ఆ స్ఫూర్తితోనే గౌడ కులస్తులంతా ఐక్యంగా ముందుకు సాగాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు పులుసు యాదగిరి గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో మండల గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన గౌడ సామాజిక వర్గ సర్పంచులు, వార్డు సభ్యులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా హాజరైన పులుసు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ.. అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప దార్శనికుడు సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఆ మహనీత ఆశయాలను ఆచరణలో పెట్టాలని సూచించారు. పదవులు కేవలం అలంకారప్రాయం కాకూడదని, అవి సమాజ సేవకు సోపానాలు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తునికి సాయిలు గౌడ్, మాజీ ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్, మాజీ రామాలయ కమిటీ చైర్మన్ పులుసు వెంకట నారాయణ గౌడ్, మాజీ గ్రంథలయ సంస్థ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్, తొట్ల సుధాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ గడ్డం ఉప్పలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# గంగమ్మ గుడి నిర్మాణానికి గంగపుత్రుల వినతి



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలో గంగపుత్రులు, గంగమ్మ గుడి నిర్మాణానికి అనుమతులు కోరుతూ సర్పంచ్‌కు వినతిపత్రం సమర్పించారు. సర్పంచ్ సానుకూలంగా స్పందించి త్వరలో స్థలం కేటాయించి అనుమతులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. గంగపుత్రులు త్వరలో నిర్మాణానికి అనుమతులు అందుకోవాలని ఆశిస్తున్నారు.

# జనవరి 18న జిల్లా స్థాయి చెస్ పోటీలు

వాస్తవం : కాటారం

ఈ నెల జనవరి 18 తేది రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా స్థాయి చెస్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు కౌటం రవి పటేల్, గౌరవ అధ్యక్షుడు పంతకాని సమ్మయ్య తెలిపారు.కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో వారు గ్రామీణ ప్రాంత క్రీడాకారుల నైపుణ్యాలను వెలికి తీసి ప్రోత్సహించడమే లక్ష్యంగా జిల్లా స్థాయి చెస్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ పోటీల్లో ప్రథమ బహుమతిగా రూ.10,000, ద్వితీయ బహుమతిగా రూ.5,000, తృతీయ బహుమతిగా రూ.3,000 నగదు బహుమతులు అందజేస్తామని వెల్లడించారు. ఆసక్తి గల క్రీడాకారులు రూ.200 ఎంట్రీ ఫీజు చెల్లించి జనవరి 17వ తేదీలోపు 9603220621, 9010685005 నంబర్లను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.చెస్ ఆట ద్వారా మానసిక ఉల్లాసం, ఆలోచనా శక్తి పెరగడంతో పాటు ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనే ధైర్యం అలవడు



తుందని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెస్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పంతకాని సమ్మయ్య, అధ్యక్షులుగా కౌటం రవి పటేల్‌ను ఎంపిక చేశారు. ఉపాధ్యక్షులుగా జనగామ కార్తీక్ రావు, ముద్దం బాపు, గంట దేవదాస్, కార్యదర్శులుగా కదారి విక్రం, పాగె ప్రవీణ్ కుమార్, ప్రకాష్, శ్రీరాములు, ఆత్మకూర్ కుమార్, మరపాక రాజేంద్రప్రసాద్‌లను ఎన్నుకున్నారు. కోశాధికారిగా ఎస్.కె. ఆసిఫ, ముఖ్య సలహాదారుడిగా కుంభం రమేష్‌ను నియమించారు. ఈసీ సభ్యులుగా సీ స్పందన, సిహెచ్ ఓదెలు, పాషా, మురళి, రాశీనారాయణ ఉన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తకు ఆర్థిక సాయం చేసిన మంత్రి కోమటిరెడ్డి



వాస్తవం : మాడుగులపల్లి

మాడ్గులపల్లి గ్రామానికి చెందిన గుండ్లపల్లి సంతోష్ రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు స్థానిక సర్పంచ్ కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రోడ్డు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి వైద్య ఆరోగ్య ఖర్చుల కోసం 30,000 రూ. ఆర్థికసహాయం స్థానిక సర్పంచ్ అర్రూరి నరేష్ ఆదివారం అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రాల వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెంల నర్సింహా, పూరిబింది సుధీర్,కార్యకర్తలు పాల్గొని సంతోష్ రెడ్డిని పరామర్శించారు.

# మల్యాలలో బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో మల్యాల బ్యాడ్మింటన్ ప్రీమియర్ లీగ్ లో భాగంగా బ్యాడ్మింటన్ పోటీలను సర్పంచ్ మందల శారద అబ్రహం, స్పాన్సర్ కట్కూరి రాజు లు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పాన్సర్ కట్కూరు రాజు మెగా 369 డెవలపర్స్ తరుపున క్రీడాకారులకు జెర్సీలు అందించారు. అనంతరం మాట్లాడుతూ.. క్రీడలు శారీరక ధారుఢ్యానికి ఎంతో మేలు చేస్తాయని, మానసిక ఉల్లాసం కలిగిస్తాయన్నారు. ముఖ్యఅతిథిగా సర్పంచ్ మందాల శారద అబ్రహం, ఉప సర్పంచ్ అనపర్తి నరేష్, వార్డు సభ్యులు పార్టీ రేణుక రవి, ఈసరి శిల్ప



శ్రీనివాస్, గుంటపల్లి నారాయణ, పిట్ల మనోహర్, ఏఎంసి డైరెక్టర్ ఈశ్వరి శ్రీనివాస్, తాజా మాజా ఎంపీటీసీ అబ్రహం, బిఆర్ఎస్ నాయకులు ఈర్లపల్లి రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


కావలెను
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
స్వామి చేయకుండా
ఉన్నది ఉన్నట్లుగా రాస్తూ
అనతికాలంలోనే
అశేష పాఠకాదరణ పొంది
రిపోర్టర్లు
జిల్లా ప్రతినిధులు
నిర్భాస్వయిన జర్నలిజానికి ప్రతీక
స్వతంత్ర పాత్రికేయానికి చిరునామాగా
నిలిచిన వాస్తవం డిజిటల్ మీడియాకు
రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో
పాత్రికేయులు కావలెను
కె.ఆర్
ప్రధాన
సంపాదకులు
9618616110

# పీర్జాదిగూడలో అంబరాన్ని తాకిన సంక్రాంతి ముగ్గుల పోటీలు

## ముగ్గులను సందర్శించిన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి విజేతలకు బహుమతులు అందజేసిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

వాస్తవం : మేడిపల్లి

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిహెచ్ఎంసి పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, పీర్జాదిగూడలో బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నిర్మల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. రంగురంగుల ముగ్గులతో ప్రాంతం పండుగ వాతావరణంతో కళకళలాడింది.ఈ ముగ్గుల పోటీలను మాజీ మంత్రి, మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సందర్శించి పాల్గొన్న మహిళలను అభినందించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూసంక్రాంతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ముగ్గుల పోటీల ద్వారా మహిళల్లోని కళాత్మకతను ప్రోత్సహించడంతో పాటు, ప్రజల్లో పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమం






త్రి కేసీఆర్ నాయకత్వంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలతో రూపొందించిన ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని పేర్కొన్నారు.మొదటి బహుమతి ?10,000 నగదు -- అనంత లక్ష్మీ, ప్రసన్న...రెండవ బహుమతి ?6,000 నగదు -- సంధ్య, సరిత...మూడవ బహుమతి ?3,000 నగదు -- జి. లక్ష్మీ, నిహారిక...ఈ బహుమతులను మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి చేతులమీదుగా విజేతలు అందుకున్నారు. అలాగే 10 మందికి ?1,000/- కన్సలేషన్ బహుమతులు, మరో 20 మందికి ఙుజ సంస్థ ద్వారా ప్రత్యేక బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇలాంటి అవకాశం కల్పించిన నాయకులకు, నిర్వాహకులకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఏదవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, లేతాకుల మాదవి, రఘుపతి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ప్రభు, అలాగే శ్యామల సాయిలు, శ్రీనివాస్ రెడ్డి, శ్యామల శ్రీనివాస్, ఆంజనేయులు, బాలరాజు, జగన్ రెడ్డి, యాసారం శ్రీనివాస్, మునుకుంట్ల కిరణ్ గౌడ్,పాశం నరేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సతీష్ గౌడ్, అశోక్, శేఖర్, ప్రవీణ్ రెడ్డి, బుల్లెట్ శంకర్, ఉపేందర్, వరికల శ్రీనివాస్, కిరణ్ నాయక్, జిలాని పాషా, పింగళి జోగిరెడ్డి, అమర్ పటేల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట పద్మశాలి సేవా సంఘం ఎన్నికలు ఏకగ్రీవం



వాస్తవం : ఎల్లారెడ్డిపేట
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పద్మశాలి సేవా సం ఘం ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించగా, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వనం రమే ష్, ఉపాధ్యక్షుడిగా రాపల్లి అంబదాసు, కార్యదర్శిగా శ్రీరామ్ సుదర్శన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే పద్మశాలి యూత్ విభాగం అధ్యక్షుడిగా దోమల భాస్కర్, ఉపాధ్యక్షుడిగా సుంకి భాస్కర్ ఎన్నికయ్యారు. ఈసందర్భంగా పద్మశాలీలు అన్ని రంగాల్లో ము ందంజలో నిల వాలనే లక్ష్యంతో సేవా భావంతో కూ డిన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. పద్మ శాలి ఐక్యతకు కట్టుబడి ఉంటామని, ఏ సమస్య వ చ్చినా ముందుండి పరిష్కారం కోసం కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు తెలిపారు.

## ఈ వేస్ట్ సేకరణకు ప్రజలందరూ సహకరించండి



వాస్తవం : మేడిపల్లి
బోడుప్పల్ జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు సర్కిల్లోని అన్ని డివిజన్లో ఈ వేస్ట్ సేకరణ చేపడుతున్నట్లు డిసి శైలజ వెల్లడించారు. జనవరి 12 మరియు 13 తేదీల్లో గ్రేటర్ మీ ఇంట్లో ఉన్న పనికిరాని పాత ఎలక్ట్రానిక్స్ ఐటమ్స్ వాడనివి పాడైపోయినవి... భారీ పాత ఫ్రిజ్జులు టీవీలు వాషింగ్ మెషిన్లు కంప్యూటర్లు లాప్టాప్ లు మొబైల్ ఫోన్లో చార్జర్లు బ్యాటరీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను... కాలనీ కమిటీ హాల్ వద్ద సేకరణ కేంద్రశీ, ఏర్పాటు చేశామని తెలిపారు. ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను చెత్తలో వేయకండి జిహెచ్ఎంసి స్వచ్ఛభారత్ సిబ్బందికి అప్పగించాలని ఈ - వేస్ట్ ను శాస్త్రీయంగా నిర్వాహన చేసి మన ప ర్యావరణాన్ని కాపాడాలని డి సి శైలజ ఒక ప్రకటనల లో అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ శ్రీనివాస్ యాదవ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో గోదావరి జలాలు విడుదల చేయాలి

### తక్షణమే రైతు భరోసా అందించాలి
### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎల్లయ్య



వాస్తవం : చందుర్తి
సకాలంలో గోదావరి జలాల ను విడుదల చేసి మండల రైతాంగాన్ని ఆదుకోవాలని చందుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేకల ఎల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం చందుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎల్లయ్య మాట్లాడుతూ.. చందుర్తి మండల వ్యాప్తంగా యాసంగి వరినట్లు పూర్తికావస్తున్నాయని ప్రధాన రిజర్వాయర్లలో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని నర్సింగాపూర్, జోగాపూర్, బండపల్లి, చందుర్తి రిజర్వాయర్లను ఎప్పటికప్పుడు గోదావరి జలాలతో నింపి మండల రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ సంవత్సరం ఆశించిన మేర వర్షాలు కురువలేదని దీంతో వచ్చే వేసవిలో భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉందన్నారు. అలాగే తక్షణమే రైతు భరోసా విడుదల చేసి చిన్న సన్నకారు రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా గత కెసిఆర్ ప్రభుత్వం పనిచేసిందని ఈ సందర్భంగా ఎల్లయ్య గుర్తు చేశారు. రైతుల సమస్యల పట్ల పాలకులు నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని సున్నితంగా హెచ్చరించారు. రైతు సమస్యల పట్ల బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొమ్మనపల్లి రాజశేఖర్, బండి శ్రవణ్ కుమార్, మరాటి భూపతి, బండి దేవరాజు, దొబ్బల ప్రవీణ్, పెద్ది గారి మహేష్, దొబ్బల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# చైనా మంజా వినియోగంపై ఉక్కుపాదం

### చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్





వాస్తవం : చందుర్తి
సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గాలిపటాల ఎగరేత పేరుతో నైలాన్ దారంతో తయారైన నిషేధిత చైనా మంజా విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. చందుర్తి మండల కేంద్రంలోని సూపర్ మార్కెట్ దుకాణాలను ఆదివారం చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ తనిఖీలు నిర్వహించారు. గాలిపటాలకు చైనా మాంజా దారాలు విక్రయించందని సూచించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ జిల్లెల్ల రమేష్ మాట్లాడుతూ...సంక్రాంతి పండుగను ప్రజలు శాంతియుతంగా, ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతోనే ఈ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చైనా మాంజా వాడకం వల్ల ప్రజల ప్రాణాలకు తీవ్ర ప్రమాదం ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యేకించి ద్విచక్ర వాహనదారులకు గొంతు కోత గాయాలు, చిన్నారులకు ప్రాణాపాయం, పక్షులు తీవ్రంగా గాయపడటం లేదా మృతి చెందడం వంటి ఘటనలు ఇటీవల కాలంలో పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి ప్రమాదకర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చైనా మాంజాపై పూర్తి నిషేధం విధించిందని గుర్తు చేశారు. నిషేధిత చైనా మాంజాను విక్రయించినా, నిల్వ చేసినా, రవాణా చేసినా, వినియోగించినా సంబంధిత వ్యక్తులపై కఠిన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై స్పష్టం చేశారు. ప్రజల భద్రతే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎలాంటి సడలింపులు ఉండవని అన్నారు. పండుగ వేళ తల్లిదండ్రులు తమ పిల్లలను సురక్షితమైన కాటన్ మాంజా మాత్రమే వినియోగించాలని ఎస్సై సూచించారు. యువత కూడా చైనా మాంజా గురించి తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, ప్రజల సహకారంతోనే ప్రమాదాలను అరికట్టగలమని తెలిపారు.

# పీరజాదిగూడలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా ప్రారంభం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ మేయర్ అజయ్ యాదవ్



వాస్తవం : మేడిపల్లి
గ్రేటర్ హైదరాబాద్ పీరజాదిగూడ సర్కిల్ పరిధిలోని విష్ణుపురి కాలనీ లో పీరజాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, సంక్రాంతి వంటి సంప్రదాయ పండుగలు మన సంస్కృతిని కాపాడుతూ, సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. మహిళల సృజనాత్మకతకు ముగ్గుల పోటీలు వేదికగా నిలుస్తాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా మనాలి ఠాకూర్ జన్మదినోత్సవం

## ఠాగూర్ జన్మదిన వేడుకలు నిర్వహించిన సర్పంచ్ పాలకవర్గం, మహిళలు



వాస్తవం : అంతర్గాం

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలో సర్పంచ్ అంగోత్ రవి నాయక్ ఆధ్వర్యంలో మక్కన్ సింగ్ సేవాసమితి చైర్మన్ మనాలి ఠా గూర్ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రవి నాయక్ మాట్లాడుతూ మక్కన్ సింగ్ సేవా సమితి చైర్మన్, శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ పుట్టినరోజు పర్వదినాన్ని పురస్కరించు కొని మా గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామంలోని వివిధ మహిళలు వారిపై ఉన్నటువంటి ప్రేమ అభిమా నాలను దృష్టిలో ఉంచుకొని మా గ్రామానికి మా మం డలానికి ఎన్నో సేవలు చేస్తున్న మక్కాన్సింగ్ రాజ్ ఠా గూర్, సతీమణి మనాలి ఠాగూర్ కుటుంబ సభ్యులు అందరూ కూడా చల్లగా ఉండాలని రాబోయే కాలంలో మా మండలాన్ని మా గ్రామాన్ని మరింత అభివృద్ధి చెం దాలంటే రాబోయే ఎన్నికల్లో తప్పకుండా మేము రాజ్ ఠాగూర్ ను గెలిపించుకోవడమే ధ్యేయంగా మేమందరం పనిచేస్తామని, మీకు ఇచ్చేటువంటి పుట్టినరోజు కానుక రాబోయే కాలంలో మా అన్నను మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ను మళ్లీ ఎమ్మెల్యేగాగెలిపించుకోవడమే గెలిపి స్తామనే కానుక మీకు ఇస్తున్నామని మక్కాన్సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి ఠాగూర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స ర్పంచ్ రవి నాయక్,ఉప సర్పంచ్ ఉష,గ్రామపంచాయ తీ పాలకవర్గం, గ్రామంలోని మహిళలు, పార్టీ నాయ కులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు




వాస్తవం : రాజేంద్రనగర్

నారాయణ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం నారాయణ హై స్కూల్ సీబీఎస్ఈ కిస్మత్పూర్ బ్రాంచ్ లో జరిగిన ఈ వేడుకల కు ముఖ్య అతిథిగా ఏజీఎం శ్రీనివాసరెడ్డి విచ్చేశారు. ప ండుగల సందర్భంగా పాఠశాలలలో నిర్వహించే కార్య క్రమాలతో మన తెలుగు సంస్కృతి పాటవాలు, సాంప్ర దాయాలు విద్యార్థులకు మరింత చేరువ అవుతాయని ఆయన అన్నారు. సంక్రాంతి పండుగ విశిష్టతను, ప్రా ముఖ్యతను శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు వేసిన సంక్రాంతి ముగ్గులు అందర్నీ ఆకట్టు కున్నాయి. పాఠశాల ఆవరణలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొని బ హుమతులను గెలుచుకున్నారు. గాలిపటాల ఎగురవేత, భోగిమంటలు పొంగల్ తయారీ వంటి కార్యక్రమాలలో సంప్రదాయ దుస్తులతో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎన్.డి సబిత, ప్రీ ప్రైమరీ కోఆర్డినే టర్ వందన, ప్రిన్సిపాల్ జి. సురేష్, అకాడమిక్ డీన్ తులసి, వైస్ ప్రిన్సిపాల్ రమ్య, ఏఓ మనోజ్ కుమార్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఒడ్డే ఓబన్న చిత్రపటానికి నివాళులు



వాస్తవం : కుత్బుల్లాపూర్ టౌన్

తెల్లదొరల అణచివేతకు ఎదురొడ్డి, రేనాటి యుద్ధ పోరా టం చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా కొంపల్లి డివిజన్ పరిధిలోని ఉ మామహేశ్వర కాలనీ , కొంపల్లి ప్రధాన రహదారిలో, ఒడ్డెర కుల సంఘం ఆధ్వర్యంలో ఓబన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి డివిజన్ అధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సాగర్ , మేడ్చల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సతీష్ సాగర్ మాట్లాడుతూ, వడ్డే ఓబన్న గారి దేశభక్తి భవిష్యత్తు తరాలకు మార్గనిర్దేశకం అన్నారు. కొంపల్లి డివిజన్ పరిధిలోని వడ్డెర కుల బంధువులకు ఎల్లవేళల భారతీయ జనతా పార్టీ వెన్నంటి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజిరెడ్డి, కొంపల్లి డివిజన్ బీజేపీ నాయకులు చక్రధర్,శంకర్ నాయక్,మధు, ఉప్పరి మహేందర్ సాగర్, రాంరెడ్డి,తి రుపతి,శ్రీనివాస్ వడ్డెరకుల పెద్దలు నాగయ్య,వెంకటయ్య , ఆంజనేయులు, బాలయ్య, వెంకటేష్, స్థానిక యువకు లు , ఇతర రాజకీయ పార్టీల ప్రముఖులు పాల్గొన్నారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190





# ఆకట్టుకున్న మహిళల ముగ్గుల పోటీలు



## విజేతలకు బహుమతుల అందజేత

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

వర్గల్ మండల పరిధిలోని శేరిపల్లి గ్రామ పంచాయ తీ పాలకవర్గం ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పో టీలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ యర్ర పావని మోహన్ రెడ్డి, జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ దేశబోయిని నర్సింహులు మా ట్లాడుతూ... సంక్రాంతి ప్రకృతి పండుగ కాగా, మ హిళలు రంగురంగుల రంగవల్లులతో సంస్కృతి, సా ంప్రదాయాలను ప్రతిబింబిశీపచేసినట్లు స్పష్టం చేశా రు. ఇలాంటి పోటీలు గ్రామీణ సాంప్రదాయాలను మ రింతగా వెలుగులోకి తెస్తాయని పేర్కొన్నారు. అనంత రం ప్రతిభ చాటిన మహిళలకు కార్యక్రమ నిర్వాహకు లు బహుమతులు అందజేయగా, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట



## ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

వాస్తవం : వేములవాడ

ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంద ని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో వేములవాడ అర్బన్ మండలం పరిధి లో అర్హులైన 25 మంది లబ్ధిదారులకు రూ .7 లక్షల 95 వేలు, వేములవాడ అర్బన్ మండల ప రిధిలోని 30 మంది లబ్ధిదారులకు 8 లక్షల 91 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్రభు త్వవిప్ ఆదిశ్రీనివాస్ ఆదివారం పంపిణీ చేశారు. ఈకార్యక్రమ లో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి శ్రీధర్ బాబు




ఆదివారం మంథని పట్టణంలోని హనుమాన్,మహా గణపతి,శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి రాష్ట్ర ప్రజలందరూ,మంథని నియోజ కవర్గ ప్రాంత వాసులు అందరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో,ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతోఉం డాలని ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర ఐటీ,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.

# దాతల సహకారంతో పేదలకు అన్నదానం

### అన్నం పరబ్రహ్మ స్వరూపం
### మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**వాస్తవం : వేములవాడ**

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1725 వ రోజుగా ఆదివారం వేములవాడ పట్టణంలోని లక్ష్మీ గణపతి, రాజన్న, భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతగా పుట్టినరోజు సందర్భంగా హన్మకొండ వాస్తవ్యులు ఇరుకుల్ల రాకేష్- కోమలత దంపతులు, శాశ్వత దాతలు డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు- స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న- సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ -జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ -సాంబశివు దంపతులు, దేవరాజు- ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్ల ప్రజ్ఞ శరత్ చంద్ర - దంపతులు, శిరీష- సాయిచంద్ర దంపతులు, శర్వాణి- రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష సాయికృష్ణ ల సహాయ సహకారాలతో



అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు వెల్లడించారు. మీయొక్క పుట్టినరోజు, పెళ్ళిరోజు, ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూటైనా భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్ట్ సభ్యులను గాని, ఫోన్ నంబర్ 92469 39388 కు సంప్రదించాలని ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్ మధు మహేష్, వొద్యాల వేణు, నాగుల చంద్రశేఖర్, సగ్గు రాహుల్, పసుల శ్రీధర్, చిన్నారులు వొద్యాల శివన్స్, తదితరులు పాల్గొన్నారు.

# హలో కళాకారుడా - చలో ఇందిరా పార్క్

### తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం
### రాష్ట్ర కార్యదర్శి గిలకత్తుల రమేష్ గౌడ్

**వాస్తవం : తిరుమలగిరి**

తెలంగాణ ఉద్యమ కళాకారుల ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన చలో ఇందిరాపార్క్ ధర్నా కార్యక్రమానికి 33 జిల్లాల కళాకారులు పెద్దఎత్తున తరలిరావాలని తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గిలకత్తుల రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణ సాంస్కృతిక సారధిలో వెయ్యి ఉద్యోగాలను సాధించుకునే దిశగా అడుగులు వేయాలని అందరూ కదిలి రావాలని కోరుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించి తెలంగాణ వస్తే మా బతుకులు మారతాయని మా చదువులు వదిలేసి ఉద్యమానికి పూర్తి సమయం ఇచ్చి మా ఆటపాటలతో ప్రజలను చైతన్యపరిచి, ఉద్యమం వైపు మళ్ళించి తెలంగాణ రాష్ట్రం సాధించడంలో ముందు వరుసలో నిలిచిన పాత్ర కళాకారులదని గుర్తుచేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే మా బతుకులు మారుతాయని ఎన్నో కలలు కన్నా మా కలకారులం ఎన్నో కష్టాలు కన్నీళ్లతో బతుకు జీవనాన్ని కొనసాగిస్తున్నామన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిపిఆర్ఓ నేతృత్వంలో ప్రభుత్వ పథకాలపై ప్రచారం కోసం మన తెలంగాణకు సంబంధించిన పది జిల్లాల్లో సుమారు 3000 మంది కళాకారులకు ఉపాధి కల్పించడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడినంక బిఆర్ఎస్ ప్రభుత్వంలో మూడు వేల మందికి ఉపాధిని కల్పించాల్సి ఉండగా తెలంగాణ సాంస్కృతిక సారధిని ఏర్పాటు చేసి దానికి చైర్మన్ గా రసమయి బాలకిషన్ ఉన్నకాలంలో తనకు అనుకూలంగా ఉన్నవాళ్ళకే ఉద్యోగాలు ఇచ్చారన్నారు. ఇట్టి అన్యాయాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తూ ఉద్యోగాలు ఇస్తామని మోసపూరితమైన మాటలు చెప్తూ కాలయాపన చేస్తున్నారన్నారు. సారధిలో ఉద్యోగ అవకాశం కోసం ఎదురుచూస్తూ 12 సంవత్సరాలుగా పేదరికంలో మగ్గుతూ ఉపాధి లేక ఉద్యోగం లేక కనీసం ఇల్లు లేని నిరుపేద కళాకారులందరం గత ప్రభుత్వ పెద్దలు చుట్టూ తిరిగి తిరిగి అసహనానికి గురైనామని, ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న క్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం సారథ్యంలో అప్పుడు కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులుగా ఉన్నటు



వంటి రేవంత్ రెడ్డిని గాంధీభవన్లో కలిసి నిరుద్యోగ కళాకారులు పడుతున్న బాధలు వివరించగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మీకు న్యాయం చేసే బాధ్యత నాది అని హామీ ఇచ్చి మావిషయాన్ని 2023 ఎన్నికల మేనిఫెస్టోలో 96వ పేజీలో పొందుపరిచి మా అందరికీ ఒక ధైర్యాన్ని ఇచ్చారని తెలిపారు. అదే స్ఫూర్తితో మా ఆట పాటలతో ప్రజలతో మమేకమై గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపడంలో మా కలకారులు కృషిచేసారన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం కాలంలోనే మన రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రీయ గీతానికి గౌరవం ఇచ్చి అందెశ్రీని సత్కరించడం చాలా సంతోషకరమన్నారు. పాటను గౌరవించిన ముఖ్యమంత్రి అదే విధంగా అర్హులైనటువంటి కవులు, కళాకారులను గుర్తించి తెలంగాణ సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలను కల్పించి కళాకారులకు న్యాయం చేయాలని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కళాకారులకు అన్యాయం జరిగిందని సాక్ష్యత్తు ఇప్పటి పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఇట్టి అంశాన్ని శాసన మండలిలో ప్రస్తావించడం జరిగిందని, మంత్రి జూపల్లి కృష్ణారావు, శాసనమండలిలో ప్రొఫెసర్ కోదండరాం, మరియు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, అసెంబ్లీలో సిర్పూర్ కాగజ్నగర్ ఎమ్మెల్యే కళాకారుల విషయం మాట్లాడడం ప్రస్తావించడం జరిగిందని, అసెంబ్లీలో, శాసనమండలిలో పలుమార్లు ప్రస్తావిస్తూ రెండు సంవత్సరాల నుంచి కాలయాపన చేస్తున్నారు తప్ప కళాకారులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం లేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సాంస్కృతిక సారధిలో 1000 ఉద్యోగాలు ఇవ్వాలని ఇందిరాపార్కు వేదికగా మహా ధర్నాకు పిలుపినిస్తున్నట్లు తెలిపారు.

# ద్విచక్ర వాహనంపై నుండి పడిన యువకునికి తీవ్ర గాయాలు



**వాస్తవం : దౌల్తాబాద్**

ద్విచక్ర వాహనంపై నుండి పడిన యువకునికి తీవ్ర గాయాలైన సంఘటన రాయపోల్ మండలం గుర్రాల సోఫా వద్ద చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సయ్యద్ నగర్ గ్రామానికి చెందిన గోరేమియా గజ్వేల్ కి వెళ్తుండగా మార్గ మధ్యలో బైక్ పై నుంచి కింద పడిపోగా అక్కడ ఉన్న స్థానికులు 108 అంబులెన్స్ కి సమాచారం ఇవ్వగా దౌల్తాబాద్ 108 సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ దేవేందర్, పైలెట్ ఐ. నర్సింలు ఘటన స్థలానికి వెళ్లి ప్రథమ చికిత్స చేస్తూ గజ్వేల్ ప్రభుత్వ హాస్పిటల్కి తరలించారు. అత్యవసర పరిస్థితి లో 108 అంబులెన్స్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సంపత్, కోఆర్డినేటర్ హరి రామకృష్ణ తెలిపారు.

# ఉలిక్కిపడిన స్థానికులు



**వాస్తవం : జూబ్లీహిల్స్**

మామూలుగా స్థానికులు ఉల్కిక్కి పడ్డారు అంటే ఒక పిడుగు పడి న సందర్భం గురించి గానీ, అర్ధరాత్రి ఏదైనా ప్రమాదకరమైన విషయం తెలిసినప్పుడు గానీ ఉలిక్కిపడుతూ ఉంటారు. కాని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రస్తుతం జిహెచ్ఎంసి పునర్విభజనలో భాగంగా నూతనంగా ఏర్పడిన శ్రీకృష్ణ నగర్ లో శనివారం సివరేజ్ కాలువ పూడిక తీస్తుంటే అందులో వాటర్ లైన్లు కనబడటంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. శ్రీకృష్ణ నగర్ వసంత హార్డ్వేర్ నుంచి ఆంటీ టిఫిన్ సెంటర్ వెళ్లే రోడ్లో ఉన్న సివరేజి కాలువలో తాగునీటి పైపులైను ప్రత్యక్షమయ్యాయి. స్థానికులు అక్కడికి చేరుకొని దుర్గంధమైన నీటిలో తాగునీటి సరఫరా చేసే పైపులైన్లు ఎలా వేశారని అధికారులను ప్రశ్నించారు. పైపులైన్లు కొంచెం డ్యామేజ్ అయిన, లీకేజ్ అయిన, కలుషితమైన నీరు వినియోగదారులకు సరఫరా అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జల మండలి అధికారులు వెంటనే సివరేజి లైన్లో తాగునీటి లైన్లను తొలగించాలని కోరారు. ఏది ఏమైనా శివరేజీ కాల్వ పైప్ లైన్లో తాగునీటి పైపులు కనబడదం ఎందా అని స్థానికులు మాట్లాడుకోవడం వాస్తవం జూబ్లీహిల్స్ నియోజకవర్గం రిపోర్టర్కి కనిపించింది

# రేవంత్‌కి వచ్చింది బూతుల భాష ఒక్కటే

- రేవంత్‌కు తెల్వదు..చెబితే వినడు
- ఇంకా మూడేళ్ల టైం ఉంది..
- ఇకనైనా మంచి పనులు చేయ్
- సీఎం రేవంత్‌కు కేటీఆర్ హితవు

అడ్డగోలు హామీలిచ్చి ప్రజలను మభ్యపెట్టి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాడు.. దేవుళ్లు, సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఒట్టు వేసి ఆరు గ్యారంటీలు అమలు చేస్తానని రేవంత్ రెడ్డి చెప్పాడు

- కేటీఆర్



**హైదరాబాద్:** బండ్లగూడ మాజీ మేయర్ శ్రీలత ప్రేమ్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. గులాబీ కండువా కాప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్లు తెలంగాణపై ఇష్టంతో పనిచేశామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కరెంట్ సమస్యలు పరిష్కరించి.. అందరికీ నాణ్యమైన విద్యుత్ అందజేశారని గుర్తుచేశారు. ప్రతి గ్రామంలో వైకుంఠ ధామాలు, పార్కులు కట్టుకున్నామని పేర్కొన్నారు. మన రాష్ట్రం, మన ప్రజల కోసం పనిచే శామని చెప్పారు. ప్రజలకు అలివి కాని హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శిం చారు. ఎన్నికల ముందు అరచేతిలో వైకుంఠం చూపించారని అన్నారు. కేసీఆర్ ప్రజలకు మంచి చేశారు కాబట్టే ఆయన్ను ప్రజలు మరిచిపోలేకపోతున్నారని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ చేసిన అభివృద్ధితో భూముల ధరలు పెరిగాయని అన్నారు. అప్పట్లో రూ.5లక్షలు ఉన్న భూమి.. 30 నుంచి 50 లక్షలకు పెరిగిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ స్తంభించిందని పేర్కొన్నారు. రెండేళ్లలో రియల్ ఎస్టేట్‌ను తొక్కిపెట్టాడని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో భూముల రేట్లు తగ్గాయని అన్నారు. ప్రజలకు అలివికాని హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికల ముందు అరచేతిలో వైకుంఠం చూపించారని అన్నారు. అడ్డగోలు హామీలిచ్చి ప్రజలను మభ్యపెట్టి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాడని అన్నారు. దేవుళ్లు, సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఒట్టు వేసి ఆరు గ్యారంటీలు అమలు చేస్తానని రేవంత్ రెడ్డి చెప్పాడని తెలిపారు. కేసీఆర్ 70 లక్షల మంది రైతులకు రూ.73 వేల కోట్లు రైతుబంధు ఇచ్చాడని తెలిపారు. కేసీఆర్ రైతుబంధుతో అగ్రవర్ణాలకు కూడా మేలు జరిగిందని అన్నారు. రైతు సంపద పెరిగితేనే అన్ని వర్గాలు ఆనందంగా ఉంటాయని తెలిపారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని అన్నారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.200 ఉన్న పింఛన్‌ను రూ.2000 చేశారని తెలిపారు. పెన్షన్ ఏమైందని అడిగితే రేవంత్ రెడ్డి బూతులు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి వచ్చింది ఒకటే భాష.. అది బూతుల భాష అని ఎద్దేవా చేశారు. లాగుల్లో తొండలు ఇడుస్తా.. పేగులు తీసి మెడలో వేసుకుంటానని అంటారని అన్నారు.

## బీఆర్ఎస్ చేసిన అప్పు రూ.2.80 లక్షల కోట్లే

రాష్ట్రం అప్పుల పాలైందని రేవంత్ రెడ్డి పదే పదే అంటాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అప్పుపై ఒక్కోకాంగ్రెస్ నేత ఒక్కోలా మాట్లాడతారని అన్నారు. ఒకరు రూ.6లక్షల కోట్లు, మరొకరు 7 లక్షల కోట్లు.. ఇంకొకరు 8లక్షల కోట్లు అని చెప్పారని తెలిపారు. దీనిపై బీజేపీ ఎంపీ కేంద్రాన్ని అడిగితే.. కేసీఆర్ రూ.2లక్షల కోట్లు మాత్రమే అప్పు చేశారని చెప్పారని గుర్తుచేశారు. కాగ్ చెప్పిన లెక్కల ప్రకారం బీఆర్ఎస్ చేసిన అప్పు 2లక్షల 80 వేల కోట్లు మాత్రమేనని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు ఏం సాధించారని కేటీఆర్ ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి తెల్వదని.. చెబితే వినడని ఎద్దేవా చేశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలని అన్నారు. ఇంకా మూడేళ్ల అధికారం ఉంది.. ఇప్పటికైనా మంచి పనులు చేయాలని హితవు పలికారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపై దృష్టిపెట్టాలని సూచించారు.


# బానిస మనస్తత్వంతో సోమ్‌నాథ్ ప్రాముఖ్యత విస్మరణ

### ఆలయ చరిత్రను తుడిచిపెట్టేందుకు గత ప్రభుత్వాలు ప్రయత్నం

సర్దార్ పటేల్ చేసిన ఆలయ పునర్నిర్మాణ ప్రయత్నాలను అడ్డుకున్నారు
భారత తొలి రాష్ట్రపతి ఈ పుణ్యక్షేత్రాన్ని సందర్శించాలని నిర్ణయించుకుంటే నాటి పాలకులు అభ్యంతరాలు
సోమ్‌నాథ్ ఆలయం .. ధైర్యం,త్యాగాలు, దృఢసంకల్పానికి నిదర్శనం
ప్రధాని మోదీ ధ్వజం

**ప్రసిద్ధ సోమ్‌నాథ్ ఆలయ చరిత్రను తుడిచిపెట్టేందుకు గత ప్రభుత్వాలు ప్రయత్నించాయని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. గత పాలకులు బానిస మనస్తత్వంతో సోమ్‌నాథ్ ఆలయ ప్రాముఖ్యతను విస్మరించారని కాంగ్రెస్ పాలకులను ఉద్దేశించి విమర్శలు చేశారు.**

ప్రసిద్ధ సోమ్‌నాథ్ ఆలయ చరిత్రను తుడిచిపెట్టేందుకు గత ప్రభుత్వాలు ప్రయత్నించాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. గత పాలకులు బానిస మనస్తత్వంతో సోమ్‌నాథ్ ఆలయ ప్రాముఖ్యతను విస్మరించారని కాంగ్రెస్ పాలకులను ఉద్దేశించి విమర్శలు చేశారు. స్వాతంత్ర్యానంతరం సర్దార్ పటేల్ చేసిన ఆలయ పునర్నిర్మాణ ప్రయత్నాలను అడ్డుకున్నారని ఆరోపించారు. భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ ఈ పుణ్యక్షేత్రాన్ని సందర్శించాలని నిర్ణయించుకుంటే నాటి పాలకులు అభ్యంతరాలు వ్యక్తం చేశారని ప్రధాని ధ్వజమెత్తారు. మూడు రోజుల గుజరాత్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ ఆదివారం సోమనాథ్ ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. సోమనాథ్‌పై విదేశీ దురాక్రమణదారులు అనేక దండయాత్రలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. సోమ్‌నాథ్ ఆలయం.. ధైర్యం, త్యాగాలు, దృఢసంకల్పానికి నిదర్శనమని పేర్కొన్నారు. గజనీ మహ్మద్ సైన్యం సోమ్‌నాథ్‌పై దాడిచేసి విధ్వంసం సృష్టించి వెయ్యేళ్లు పూర్తయినా కూడా ఆ ఆలయంపై జెండా ఎగురుతూనే ఉందని, అది భారతదేశ స్ఫూర్తిని ప్రపంచానికి చాటుతోందని ప్రధాని వ్యాఖ్యానించారు. సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ భారతదేశ విశ్వాసానికి ప్రతిబింబమని పేర్కొన్నారు. ఇవాళ తాను స్వాభిమాన్ పర్వ్‌లో పాల్గొనడం ఒక గొప్ప జ్ఞాపకమని చెప్పారు. ఈ జ్ఞాపకాన్ని తాను ఈ జీవితంలో మరిచిపోలేనని అన్నారు. కాగా సోమ్‌నాథ్ ఆలయంపై దాడికి వెయ్యేళ్లయిన సంద ర్భంగా ప్రధాని మోదీ ఇటీవల ప్రత్యేక వ్యాసం రాశారు. పుణ్యక్షేత్రంపై గజనీ మహమ్మద్ క్రూర, హింసాత్మక దండయాత్ర చేసింది 1026 జనవరిలోనేనని, ఆలయ పునరుద్ధరణ తర్వాత 1951 మే 11న ఆనాటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ కృషితో ఆలయంలో భక్తులకు మళ్లీ దర్శనభాగ్యం కలిగిందని తన వ్యాసంలో పేర్కొన్నారు. దాడి ప్రయత్నం జరిగిన ప్రతిసారీ ఆలయాన్ని కాపాడుకునేందుకు ప్రజలు అడ్డుపడ్డారని, కొందరు ప్రాణత్యాగం కూడా చేశారని ఆయన గుర్తుచేశారు.



# అర్ధ శతకంతో మెరిసిన మిచెల్, నికోల్స్

మూడు వన్డేల సిరీస్ తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్ భారీ స్కోర్ చేసింది. వడోదరలో కివీస్ ఓపెనర్లు హెన్రీ నికోల్స్(62), డెవాన్ కాన్వే (56)లు అర్ధ శతకాలతో శుభారంభివ్వగా.. ప్రత్యర్థి మూడొందలకు పైగా కొడుతుందనిపించింది. కానీ, హర్షిత్ రానా(2-65).. ప్రసిధ్ కృష్ణ(2-60) పొదుపుగా వికెట్ల వేటతో మిడిలార్డర్ తోకముడిచింది. ఓవైపు వికెట్లు పడుతున్న డారిల్ మిచెల్ (84) ఒంటరి సైనికుడిలా పోరాడాడు. హాఫ్ సెంచరీ తర్వాత గేర్ మార్చిన అతడిని ప్రసిధ్ వెనక్కి పంపడంతో న్యూజిలాండ్ పరిమితమైంది. వడోదరలో న్యూజిలాండ్ బ్యాటర్లు సమిష్టిగా రాణించి పోరాడగలిగే స్కోర్ అందించారు. టాస్ ఓడిన జట్టుకు ఓపెనర్లు హెన్రీ నికోల్స్ (62), డెవాన్ కాన్వే(56)లు శుభారంభమిచ్చారు. భారత పేస్ దళాన్ని సమర్ధంగా ఎదుర్కొన్న వీరిద్దరూ నింపాదిగా ఆడుతూ స్కోర్ బోర్డును ఉరికించారు. క్రీజులో పాతుకుపోవడంతో 21 ఓవర్ల వరకూ ఒక్క వికెట్ పడలేదు. అయితే.. అర్ధ శతకంతో రెచ్చిపోయిన నికోల్స్‌ను



ఔట్ చేసి హర్షిత్ రానా (2-65) పరుగులకు బ్రేకులు వేశాడు. ఆ తర్వాత కాసేపటికే హాఫ్ సెంచరీతో జోరు మీదున్న కాన్వేను రానా ఊహించని బంతితో క్లీన్‌బౌల్డ్ చేశాడు. అక్కడి నుంచి న్యూజిలాండ్ స్కోర్ వేగం తగ్గింది. ఓపెనర్లు వెంట వెంటనే ఔట్ కావడంతో.. న్యూజిలాండ్ మిడిలార్డర్ కూడా క్రీజులో నిలువలేదు. సిరాజ్ ఓవర్లో రాహుల్‌కు క్యాచ్ ఇచ్చి విల్ యంగ్(12) వెనుదిరిగాడు. డేంజరస్ గ్లెన్ ఫిలిప్స్(12)ను కుల్దీప్ యాదవ్ బుట్టలో వేసుకోగా.. శ్రేయాస్ అయ్యర్ మెరుపు త్రోకు కెప్టెన్ మైఖేల్ బ్రేస్‌వెల్(16) రనౌటయ్యాడు. ఓవైపు వికెట్లు పడుతున్న డారిల్ మిచెల్ (84 71 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లు) మాత్రం తడబడలేదు. హాఫ్ సెంచరీ తర్వాత రెచ్చిపోయిన అతడు.. ప్రసిధ్ ఓవర్లో వరుసగా 4, 6,



4 బాదిన మిచెల్ ఆ తర్వాత ఔటయ్యాడు. ఆఖరి ఓవర్లో రెండు ఫోర్లతో కలిపి 14 రన్స్ రావడంతో న్యూజిలాండ్ మూడొందలకు పరిమితమైంది.

# వడోదరలో జయకేతనం

**తొలి వన్డేలో**
**న్యూజిలాండ్‌పై భారత్ విజయం**
**కోహ్లీ సెంచరీ మిస్**
**రాణించిన గిల్, అయ్యర్**
**హర్షిత్ ఆల్‌రౌండ్ షో**



**వడోదర:** కొత్త ఏడాది స్వదేశంలో న్యూజిలాండ్‌తో ఆదివారం నుంచి మొదలైన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను భారత్ విజయంతో ప్రారంభించింది. తొలిసారి పురుషుల వన్డే సిరీస్‌కు వేదికైన వడోదరలోని బీసీఏ స్టేడియంలో జరిగిన తొలి వన్డేలో టీమ్ఇండియా 4 వికెట్ల తేడాతో గెలిచి సిరీస్‌లో 1-0 ఆధిక్యం సాధించింది. కివీస్ నిర్దేశించిన 301 పరుగుల ఛేదనలో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' విరాట్ కోహ్లీ (91 బంతుల్లో 93, 8 ఫోర్లు, 1 సిక్స్) మరో క్లాస్ ఇన్నింగ్స్‌కు తోడు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (71 బంతుల్లో 56, 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (47 బంతుల్లో 49, 4 ఫోర్లు, 1 సిక్స్) రాణించడంతో మరో ఓవర్ మిగిలుండగానే లక్ష్యాన్ని పూర్తిచేసింది. హర్షిత్ రాణా ఆల్‌రౌండ్ షో (బ్యాట్‌తో 29, బంతితో 2/65)తో మెరిశాడు. తొలుత బ్యాటింగ్ చేసిన కివీస్ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 300 రన్స్ చేసింది. డారిల్ మిచెల్ (71 బంతుల్లో 84, 5 ఫోర్లు, 3 సిక్స్‌లు), హెన్రీ నికోల్స్ (69 బంతుల్లో 62, 8 ఫోర్లు), డెవాన్ కాన్వే (67 బంతుల్లో 56, 6 ఫోర్లు, 1 సిక్స్) హాఫ్ సెంచరీలతో కదం తొక్కారు. ఇరు జట్ల మధ్య రెండో వన్డే ఈ నెల 14న రాజ్‌కోట్‌లో జరుగుతుంది. ఛేదనలో రోహిత్ శర్మ (26) మెరుపులు మెరిపించినా ఎక్కువ సేపు క్రీజులో నిలువలేకపోయాడు. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌కు దూరంగా ఉండి రీఎంట్రీ ఇచ్చిన కెప్టెన్ గిల్ కూడా ప్రారంభంలో ఆచితూచి ఆడినా ఛేదనలో మొనగాడు కోహ్లీ మాత్రం తన భీకర ఫామ్‌ను కొనసాగిస్తూ అభిమానులను అలరించాడు. ఎదుర్కొన్న మూడో బంతినే మిడాన్ దిశగా బౌండరీతో పరుగుల వేటను ఆరంభించిన అతడు.. క్రీజులో ఉన్నంతసేపూ అదే జోష్‌ను కొనసాగించాడు. క్రిస్టియన్ క్లార్క్ ఓవర్లో రెండు, ఆదిత్య ఓవర్లో రెండు బౌండరీలు బాదిన కోహ్లీ.. 44 బంతుల్లోనే తన కెరీర్‌లో 77వ ఫిఫ్టీని నమోదుచేశాడు. ఆరంభంలో నెమ్మదిగా ఆడిన గిల్.. ఆతర్వాత వేగం పుంజుకున్నాడు. 66 బంతుల్లో అతడి హాఫ్ సెంచరీ పూర్తైంది. అయితే ఆ తర్వాత అతడు భారత సంతతి స్పిన్నర్ ఆదిత్య బౌలింగ్‌లో ఫిలిప్స్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరడంతో 118 పరుగుల రెండో వికెట్‌కు తెరపడింది. గిల్ స్థానంలో వచ్చిన అయ్యర్ కూడా జోరు కొనసాగించడంతో భారత్ లక్ష్యం వైపు వేగంగా సాగింది. అయితే కోహ్లీ శతకానికి 7 పరుగుల దూరంలో ఉండగా జెమీసన్ వరుస ఓవర్లలో భారత్‌కు షాకిచ్చాడు. కోహ్లీతో పాటు జడేజా, అయ్యర్‌ను ఔట్ చేయడంతో అభిమానుల్లో కలవరం మొదలైంది. కానీ హర్షిత్, వాషింగ్టన్ (7ని) అండగా కేఎల్ రాహుల్ (29ని) లాంఛనాన్ని పూర్తిచేశాడు.

## టీమిండియాకు షాక్..

# వన్డే సిరీస్ నుంచి రిషబ్ పంత్ ఔట్



హైదరాబాద్ : న్యూజిలాండ్‌తో సిరీస్‌కు ముందే భారత్ ఎదురుదెబ్బ తగిలింది. వికెట్ కీపర్ రిషబ్ గాయంతో ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. శనివారం ప్రాక్టీస్ సెషన్‌లో కడుపులో నొప్పి రావడంతో తీవ్ర అసౌకర్యానికి గురయ్యాడు. అతడికి ఎంఆర్ఐ స్కాన్ చేయించామని, పంత్ ఆరోగ్య పరిస్థితిని బీసీసీఐ మెడికల్ టీమ్ పర్యవేక్షిస్తోందని బీసీసీఐ ఒక ప్రకటనలో తెలిపింది. జనవరి 11 నుంచి వడోదరాలో ప్రారంభం కానున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో పంత్ ఆడే అవకాశం లేదని బీసీసీఐ అధికారికంగా స్పష్టం చేసింది. అతడి స్థానంలో ఇటీవల జరిగిన విజయ్ హజారే ట్రోఫీలో రాణించిన ధ్రువ్ జురేల్‌ను టీంలోకి తీసుకున్నారు. వన్డే జట్టులో జురేల్ రిజర్వ్ వికెట్ కీపర్‌గా ఉంటాడు.

# ఫోన్‌కు దూరంగా జేమ్స్‌బాండ్

**ఆయన దేశ భద్రతాసలహాదారు.. అయినా ఫోన్, ఇంటర్నెట్ వాడరు స్వయంగా వెల్లడించిన ఇండియన్ జేమ్స్‌బాండ్**

భారతదేశ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ మొబైల్ ఫోన్‌నుగానీ, ఇంటర్నెట్‌నుగానీ వాడరట. తన రోజూవారీ కార్యకలాపాల్లో వాటికి అస్సలే చోటివ్వరట. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. తాను ఇంటర్నెట్ ఉపయో గించననే మాట నిజమేనని చెప్పారు.తాను మొబైల్ ఫోన్‌ను కూడా ఎక్కువగా వినియోగించనని, కుటుంబ సభ్యులు, ఇతర దేశాల్లోని ప్రజలతో మాట్లాడేందుకు కొన్ని సందర్భాల్లో మాత్రమే ఉపయోగిస్తానని, అది కూడా అవసరం అనుకుంటేనే అని అజిత్ దోవల్ చెప్పారు. మొబైల్, ఇంటర్నెట్ రెండూ లేకుండా విధులు నిర్వర్తించేలా ప్లాన్ చేసుకుంటానని తెలిపారు. కమ్యూనికేషన్‌కు చాలా మార్గాలు ఉన్నాయని అన్నారు.కమ్యూనికేషన్‌కు సంబంధించి ప్రజలకు తెలియని మార్గాలు ఎన్నో ఉన్నాయని, వాటిని కూడా వారికి పరిచయం చేయాలని సూచించారు. వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌లో పాల్గొన్న సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. కాగా 1945లో ఉత్తరాఖండ్‌లో జన్మించిన ధోవల్.. 1968 లో ఐపీఎస్‌లో చేరారు. విధుల్లో చూపిన ధైర్య సాహసాలకుగానూ కీర్తిచక్ర అందుకున్నారు.ఆ అవార్డు అందుకున్న పిన్న వయస్కు డైన పోలీసు ఆఫీసర్ ఆయనే కావడం విశేషం. మిజోరం, పంజాబ్, ఈశాన్య ప్రాంతాల్లో చోటుచేసుకున్న తిరుగుబాటు వ్యతిరేక ఆపరేషన్లలో దోవల్ కీలకంగా వ్యవహరించారు. కేరళ క్యాడర్‌కు చెందిన ఆయన నిఘా, అంతర్గత భద్రతా విభాగాల్లో ఎక్కువకాలం పనిచేశారు. జాతీయ భద్రతా నిర్ణయాల్లో కీలకపాత్ర పోషించారు. 2016 సర్జికల్ స్ట్రైక్స్, 2019 బాలాకోట్ స్ట్రైక్స్ వాటిలో ఉన్నాయి.



## పాత బస్టాండ్ వ్యాపార సంఘం ఎన్నికల్లో
# కనకయ్య గౌడ్ ఘన విజయం



**జనోదయ, మందమర్రి జనవరి 11:** పట్టణంలోని పాత బస్టాండ్ వ్యాపారస్తుల సంఘం నూతన అధ్యక్షునిగా వడ్లకొండ కనకయ్య గౌడ్ ఎన్నికయ్యారు. పట్టణంలోని హైదరాబాద్ కృష్ణవేణి పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో కనకయ్య గౌడ్ తన సమీప ప్రత్యర్థి రమేష్‌పై 32 ఓట్ల ఆధిక్యంతో ఘన విజయం సాధించారు. అధ్యక్ష పదవి కోసం నలుగురు పోటీ పడగా అనూహ్యంగా కనకయ్య విజయం సాధించారు. ఉదయం 8 గం,, నుండి మధ్యాహ్నం 1గం,, వరకు పోలింగ్ నిర్వహించారు. మొత్తం 343 మంది వ్యాపార ఓటర్లు ఉండగా 335 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధ్యక్ష పదవికి వడ్ల కొండ కనకయ్య, రమేష్, శ్రీధర్, శివలు పోటీపడ్డారు. గెలుపు కోసం ఎవరికి వారు గత వారం రోజులుగా ముమ్మర ప్రచారం చేపట్టారు. పోలింగ్ అనంతరం 2 గం,, ఓట్ల లెక్కింపు చేపట్టగా కనకయ్య గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కనకయ్య గౌడ్ మాట్లాడుతూ వ్యాపారస్తులు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వ్యాపారస్తుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని వ్యాపారస్తులకు అందుబాటులో ఉంటూ సంఘం అభివృద్ధికి పాటు పడతానని ఆయన స్పష్టం చేశారు.అనంతరం వ్యాపారస్తుల ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యాపారులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# మేడారం జాతరను ప్రపంచానికి పరిచయం చేస్తాం

**జాతర కోసం 251 కోట్లు వెచ్చిస్తున్నాం**
**15 కల్లా జాతర పనులు పూర్తి**
**మేడారంలో డిప్యూటీ సీఎం భట్టి**

**వాస్తవం, మేడారం, జనవరి 12:** సమ్మక్క సారలమ్మ జాతర కేవలం గిరిజనుల పండుగ మాత్రమే కాదనీ, తెలంగాణ గుండె చప్పుడు... ఆత్మ గౌరవ ప్రతీక అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన మేడారంలో జాతర పనులను మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి జాతర ఏర్పాట్ల పై సమీక్షించి తదుపరి మీడియాతో మాట్లాడారు. సమ్మక్క సారలమ్మ జాతర విశిష్టతను, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా శాశ్వత నిర్మాణాలతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. జాతర ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం 251 కోట్లు ఖర్చు చేస్తుందని, ఇందులో జాతర నిర్వహణ కోసం 150 కోట్లు, శాశ్వతంగా గుడి నిర్మాణ పనులకు గాను 101 కోట్లు వెచ్చిస్తున్నట్లు వివరించారు. నిధుల ఖర్చు, చేయాల్సిన పనులు అన్ని విషయాలను మేడారంలో సమీక్షించి ఇక్కడికి ఇక్కడే నిర్ణయాలు తీసుకున్నట్లు డిప్యూటీ సీఎం మీడియాకు వివరించారు.ఇప్పటికీ జాతర పనులు సగటున 85శాతం పూర్తి చేశారు. మిగిలిన పనులు 15వ తేదీ వరకు పూర్తి చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించినట్లుగా తెలిపారు.

**పూర్తి చేసిన పనులకు నిధులు విడుదల...**

జాతర సందర్భంగా అవసరమైన నిధులు విడుదల చేశాం అని, పూర్తి చేసిన పనులకు 24గంటల్లో బిల్లులు మంజూరు చేస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. గతంలో జాతర నిర్వహణకు 75 కోట్లు, 100 కోట్లు ఖర్చు చేస్తే తమ ప్రభుత్వం 251 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు.ప్రధానంగా ఆరోగ్య, విద్యుత్, పంచాయతీ శాఖ అధికారులు జాతర పూర్తి అయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని వీరితో పాటు యావత్ శాఖల సిబ్బంది అధికారులు జాతరను సీరియస్‌గా తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ...మేడారానికి సంక్రాంతి సెలవుల సందర్భంగా ప్రతి గంటకు సగటున వెయ్యి వాహనాలు చేరుకున్నాయని తెలిపారు. మేడారం జాతర పనులపై తాను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నానని మంత్రి స్పష్టం చేశారు.ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ...జాతర సమయంలో ప్రజల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. తొక్కిసలాట వంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రౌడ్ కంట్రోల్‌కు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు తమ శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు.సమీక్ష సమావేశంలో... కలెక్టర్ మాట్లాడుతూ...గతంలో ఒకేసారి సుమారు 3 వేల మంది భక్తులు దర్శనం చేసుకునే అవకాశం ఉండగా, ఈసారి ఒకేసారి 8 వేల మంది భక్తులు దర్శనం చేసుకునేలా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించినట్లు తెలిపారు. మేడారం జాతర లైవ్ కవరేజ్‌కు అనుకూలంగా నాలుగు మీడియా వాచ్ టవర్లను ఏర్పాటు చేసినట్లు



చెప్పారు.గద్దెల ప్రాకారాన్ని గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా రూపొందిస్తూ మొత్తం 8 గేట్లను నిర్మించామని, ప్రాకార గోడలపై ఆదివాసీ జీవనశైలి ప్రతిబింబించేలా ప్రత్యేక శిల్పాలను చెక్కినట్లు వివరించారు. ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ మాట్లాడుతూ.. జాతర విధులకు మొత్తం 13 వేల మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. 480 సీసీ కెమెరాలు, 20 డ్రోన్‌లతో నిఘా ఏర్పాటు చేశామని, నేర నియంత్రణ కోసం పొరుగు జిల్లాల నుంచి ప్రత్యేక బృందాలను కూడా మోహరించినట్లు చెప్పారు. అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకునేలా ముందస్తు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. దేవాలయ లైటింగ్‌కు సంబంధించి, టీటీడీలో పని చేసిన అనుభవం కలిగిన ప్రత్యేక ఏజెన్సీని నియమించినట్లు అధికారులు మంత్రులకు వివరించారు. లైటింగ్ ప్రోటోటైప్‌ను మంత్రులకు ప్రదర్శించగా, లైటింగ్ పూర్తిగా ఆదివాసీ సంస్కృతి ప్రతిబింబించేలా ఉండాలని మంత్రులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. సమావేశంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్,ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు,ఆర్ అండ్ బి ఈఎన్ సి,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,ఆర్డీఓ వెంకటేష్‌పాల్గొన్నారు.

వాస్తవం



# బీఆర్ఎస్‌ను మునిసిపోల్స్‌లోనూ ఓడిస్తాం



**ఇంటి ఆడబిడ్డకు న్యాయం చేయలేని వారు తెలంగాణ మహిళలను ఉద్ధరిస్తారా?**

**గోదావరి ఖనిలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**1700 మందికి ఇందిరమ్మ ఇళ్ల పత్రాల పంపిణీ**

**రూ.163 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**వాస్తవం: పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**

అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో జరిగిన 3 ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌ను చీకొట్టిన రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. త్వరలో జరిగే పురపాలక, మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో నాలుగోసారి బీఆర్ఎస్‌ను ఓడిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇంటి ఆడబడుచుకు న్యాయం చేయలేని వారు తెలంగాణ ఆడబడుచులను ఉద్ధరిస్తామని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. పెద్దపల్లి జిల్లా రామగుండంలో ఆదివారం జరిగిన బహిరంగసభలో 1,700 మంది నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్‌లను పంపిణీ చేసిన భట్టి విక్రమార్క.. రూ.169 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. పేదవాడికి ఇల్లు కట్టిస్తే కమీషన్లు రావని.. రూ.1.5 లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి గత పదేళ్ల బీఆర్ఎస్ సర్కారు దోచుకుందని, కానీ తమ ప్రభుత్వం రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. పేదవాడైతే చాలు.. పింక్ చొక్కా ఉన్నా ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామన్నారు. త్వరలో కార్మిక సంఘాలు, కోల్‌బెల్ట్ ప్రాంత ప్రజా ప్రతినిధులతో ఉమ్మడి సమావేశం నిర్వహించి సింగరేణి కార్మిక సమస్యలకు పరిష్కారం కనుగొందామని చెప్పారు.సింగరేణి పరిధిలోని కోల్‌బెల్ట్ పట్టణాల్లో 76వ నంబర్ జీవో ద్వారా పేదలకు పట్టాలిచ్చే విషయమై రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుంటుందని భట్టి విక్రమార్క వెల్లడించారు. జెన్‌కో/ ఎన్‌టీపీసీ ద్వారా రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు త్వరలో



శంకుస్థాపన చేస్తామన్నారు. రాష్ట్ర సాధనకు ఉద్యమించిన జర్నలిస్టులను కేసీఆర్ ప్రభుత్వం వంచించిదన్న భట్టి విక్రమార్క.. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలి స్టులకు ఇళ్ల స్థలాల మంజూరుపై త్వరలో నిర్ణయం తీసుకుంటామ న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రె డ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు హర్కా ర వేణుగోపాల్‌రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తాని యా, కనీస వేతనాల బోర్డు చైర్మన్ జనక్‌ప్రసాద్, కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.

# నిర్వాసితులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

**ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**వాస్తవం : గోదావరిఖని**

పెద్దపల్లి జిల్లా రామగుండంలో ఆదివారం జరిగిన బహిరంగసభలో 1,700 మంది నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్‌లను పంపిణీ చేసిన భట్టి విక్రమార్క.. రూ.169 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రామగుండం ప్రాంతంలో ఉన్న నిరుపేదలు,యువకులు,కార్మికులకు మంచి చేయాలని ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే నిరంతరం పని చేస్తున్నా రని మంత్రి ప్రశంసించారు.చివరి ఆయకట్టుకు సాగు నీరు అందించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే పని చేస్తున్నారని చెప్పారు.నగరంలో రోడ్డు వెడల్పు పనుల వల్ల నష్టపోయే నిర్వాసితులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.వాణిజ వ్యాపార సంస్థలు నగరంలో వృద్ధి చెందాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.నిరుద్యోగ యువతకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు.నేడు 600 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు నాంది పలికామని అన్నారు.ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు చేసి పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేసి 479 మంది అర్హులకు నేడు ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేస్తున్నామని అన్నారు.అర్హత ఉండి ఇండ్లు రానివారు ఎవరు ఆందోళన చెందవద్దని, రాబోయే దశలలో మరిన్ని ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు.మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి 10 లక్షలకు పెంపు,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్,నూతన రేషన్ కార్డుల జారీ,రేషన్ ద్వారా ప్రతి లభిదా రుడుకు నెలకు 6 కిలోల సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం జన్‌కో లేదా ఎన్.టి.పి.సి ద్వారా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు.వైయస్సార్ హయంలో 18 వేల ఇండ్లకు క్రమబద్ధీకరణ పట్టాలు పంపిణీ చేశామని, పెండింగ్ దరఖాస్తులను త్వరలోనే పరిశీలించి పట్టాలు పంపిణీ చేస్తామని




తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను వక్రీకరిస్తూ సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న అబద్ధపు ప్రచారాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నగరంలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా తప్పనిసరిగా పరిష్కరిస్తామని అన్నారు.